


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 08-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 76 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### తెలంగాణలో ప్రశాంతంగా

# ముగిసిన పోలింగ్

- పలుచోట్ల ఈవీఎంల మొరాయింపు
- క్యూ లైన్లలోనే నిలబడిన ఓటర్లు
- ఓటింగ్‌లో పాల్గొన్న ప్రముఖులు
- చెదురుమదురు దాడులు
- ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం
- 11న ఓట్ల లెక్కింపు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 119 నియోజకవర్గాల్లో ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వరుసలో ఉన్నవారు మాత్రం ఇంకా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 32,815 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఇందులో 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటలకే పోలింగ్ సమయం ముగియగా.. మిగతా నియోజకవర్గాల్లో 5గంటలకు ముగిసింది. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. కొన్నిచోట్ల గంటలతరబడి ఓటర్లు వేచిచూడాల్సి వచ్చింది. పలుచోట్ల స్వల్ప దాడులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల తమ ఓట్లు గల్లంతయ్యాయని పౌరులు నిరసనలకు దిగారు. మృతిచెందిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయనే ఆరోపణలు సైతం వ్యక్తమయ్యాయి. అన్ని నియోజకవర్గాల్లో 1821 మంది అభ్యర్థుల భవితవ్యం ఈనెల 11న జరగనున్న ఓట్ల లెక్కింపులో తెలిసిపోనుంది. మరోవైపు రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56.17శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఆ సమయానికి హైదరాబాద్‌లో 38.68 శాతం తరువాయి 7లో..

### ఓటుద్వారానే

# నాయకుడ్ని ఎన్నుకోండి

### ఓటు వేసిన గవర్నర్ దంపతులు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్, ఆయన సతీమణి సోమాజిగూడ, రాజ్ నగర్‌లోని ఐసీడీఎస్ అంగన్వాడీ కేంద్రం పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నరసింహన్ పిలుపునిచ్చారు. ఓటు వేసినప్పుడే సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశముంటుందని గవర్నర్ అభిప్రాయపడ్డారు.

### గొప్ప దార్శనికతతో విశాఖలో

# లులు కన్వెన్షన్ సెంటర్

### ప్రపంచంలోనే ఆకర్షణీయ కేంద్రం .. ఈ నెలలోనే పనులు ప్రారంభం ... సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: లులు అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఒక వినూత్న రీతిలో అత్యంత ఆకర్షణీయ నిర్మాణంగా రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. కన్వెన్షన్ సెంటర్‌తో పాటు, 5 స్టార్ హోటళ్లు, విశాలమైన మాల్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలు, నిర్మాణ డిజైన్‌లను ముఖ్యమంత్రి సచివాలయంలో పరిశీలించారు. 1500 కోట్ల రూపాయల వ్యయం తో 13.83 ఎకరాల విస్తీర్ణంలో ఈ అంతర్జాతీయ కన్వెన్షన్ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి లండన్‌కు చెందిన డిజైన్ ఇంటెర్నేషన్ అనే ఆర్కిటెక్ట్ సంస్థ వివిధ నమూనాలను ముఖ్యమంత్రికి వివరించింది. విశాఖపట్నం బీచ్‌కు ఎదురుగా ఏర్పాటుకానున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఆకర్షించేలా రూపుదిద్దుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్ నుంచి బీచ్ వీక్షణ కనువిందు కలిగించేలా తరువాయి 2లో..

# కేంద్రమిచ్చిన నిధులు దోచేస్తున్నారు



కాకినాడ : పిల్ల కాంగ్రెస్‌కు ఓటేస్తే తల్లి కాంగ్రెస్‌కు ఓటేసినట్లు అన్న చంద్రబాబు.. ఇప్పుడు తల్లి కాంగ్రెస్ చంకెక్కారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీ నారాయణ ఎద్దేవా చేశారు. శనివారమిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్నం పెట్టిన చేతిని నరకడం చంద్రబాబు సహజ గుణమంటూ విమర్శించారు. బీజేపీ నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొచ్చే చర్యలు తీసుకోబట్టే దొంగలంతా ఒకటవుతున్నారని తెలిపారు. అందుకే సూట్‌కేస్ కంపెనీలు కూడా మూతపడుతున్నాయన్నారు. కేసుల నుంచి తనను తాను కాపాడుకోవడం కోసం దొంగ చంద్రబాబు ఎన్ని రాష్ట్రాలు తిరుగుతున్నాడో అందరికి తెలుసన్నారు.

మాతో మిత్ర పక్షంగా ఉన్నప్పుడు కూడా బాబు దొంగగానే కనిపించాడంటూ కన్నా ఆరోపించారు. 2014లో చంద్రబాబు నేను మారాను నమ్మండంటూ వస్తే మాతో పాటు మోదీ కూడా నమ్మారని తెలిపారు. ఎస్పీవీ ఏర్పాటు చేయకుండా కేంద్రం నుంచి రూ. 16, 500 కోట్లు చంద్రబాబు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లుగా తరువాయి 2లో..






# రక్తదానం మరొకరికి ప్రాణదానం



అనకాపల్లి : రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడమేనని సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి అన్నారు. పట్టణంలోని ఆదినారాయణ మహిళా కళాశాలలో రక్తధానంపై, పరి ఆద్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రక్తధానం చేయాలన్నారు. దీని వలన ఎటువంటి నష్టం జరగదన్నారు. రక్తధానంపై ఉన్న అపోహలు తొలగించు కోవాలన్నారు. ఇచ్చిన రక్తం వెంటనే సమకూరు తుందన్నారు. అవసరంమేరకు ప్రతీ మనిషి నుండి రక్తం సేకరించడం జరుగుతుందన్నారు. ఎంతోమంది రక్తంలేక చనిపోతున్నారని చెప్పారు. అటువంటి వారిని రక్తధానం చేయడం వలన బ్రతికించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్‌తోపాటు, సిబ్బంది ఆడారి భాస్కరరావు తదితరుల పాల్గొన్నారు.

# బ్యాంకర్లకు సానుకూల ధృక్పదం అవసరం : జిల్లా కలెక్టర్



విజయనగరం: పేదరిక నిర్మూలనలో ప్రభుత్వం పేదలకు అందజేసే రుణాల చెల్లింపు విషయంలో బ్యాంకు అధికారులకు సానుకూల ధృక్పదం అవసరమని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. శుక్రవారం కలక్టరేట్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంలో పేదలకు గృహవసతి కల్పించటంలో మెప్మా పేదలకు బ్యాంకులకుఅనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని అన్నారు. డ్యాక్యుమెంటేషన్ విషయంలో బ్యాంకర్ల నిబంధనల విషయమై పేదల పట్ల కఠిన తరం కాకూడదని , ప్రభుత్వ కూడా తగు బాధ్యత వహిస్తుందన్న విషయం బ్యాంకర్లు గమనించాలన్నారు. పట్టణాలలో గృహ కల్పన విషయంలో 11 వేల దరఖాస్తులు వచ్చినా గతు పరిశీలన జరిపి 9 వేల మందికి మంజూరు చేయడం జరిగిందన్నారు. గృహ వసతి కి నాలుగు వాయిదాలుంటాయని కేటగిరి సిలో మాత్రంమే కొంత సమస్య ఉందన్నారు. మెప్మా మేనేజింగ్ డైరక్టర్ నిరంతరం మోనటరింగ్ చేస్తారని తెలిపారు.

గృహ నిర్మాణాల విషయమై మూడు పద్ధతులు పాటించామనిమార్చి 31వ తేదీ లోగా ఎట్టిపరిస్థితిలోనైనా 5 వేల పట్టణ గృహ నిర్మాణాలకు రుణాలు అందజేత పూర్తికావాలని బ్యాంకర్లు సహకారం ఇందుకు అవసరమన్నారు.

మొదటి పేజీ తరువాయి

## గొప్ప దార్శనికతతో విశాఖలో లులు కన్వెన్షన్ సెంటర్

నిర్మాణ నైపుణ్యం ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖ సముద్రతీరం వెంబడి కనిపించే అందమైన ప్రకృతి ప్రతిబింబించేలా నిర్మాణం ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని డిజైన్ ఇంటెర్నేషన్ సీఈఓ డేవిడ్ పడౌవ వివరించారు. లులు సంస్థ ఈ ప్రాజెక్ట్ కింద మొత్తం ఆరు లక్షల చదరపు అడుగులలో మెగా కమర్షియల్ కాంప్లెక్స్, 5000 సీటింగ్ సామర్థ్యం కలిగిన కన్వెన్షన్, ఎగ్జిబిషన్ సెంటర్, తొలిదశలో 220 గదుల 5 స్టార్ హోటల్ నిర్మాణం చేపట్టబోతున్నారు.

ఒక గొప్ప దార్శనికతతో అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించామని, ఈ ప్రపంచంలోనే ఒక అద్భుత నిర్మాణంగా రూపుదిద్దుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సంకల్పంలో తామెక్కడ రాజీ పడటం లేదని తెలిపారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతితో పాటు అన్ని ప్రధాన పట్టణాలను కాలుష్యరహిత ప్రాంతాలుగా ఉండేలా చర్యలు చేపట్టామని చెప్పారు. ఇక రాబోయే రోజుల్లో విద్యుత్ వాహనాలను విస్తృతంగా వాడుకలోకి వచ్చేలా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఆలోచనలకు దీటుగా ప్రాజెక్ట్ రూపకల్పన జరగాలని లులు సంస్థ ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్, ఏపీఐఐసీ ఎండీ బాబు అహ్మద్ పాల్గొన్నారు.

## కేంద్రమిచ్చిన నిధులు దోచేస్తున్నారు

కేంద్రం ఇచ్చిన నిధులను చంద్రబాబు దోచేశారంటూ ఆరోపించారు. పిల్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి.. అందులో కొందరికి మంత్రి పదవులను కట్టబెట్టి బాబు తన ప్రభుత్వాన్ని నడుపుకుంటున్నారంటూ కన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నగరదర్శిని కార్యక్రమంలో పాల్గొన్న సురేంద్ర



అనకాపల్లి ...పట్టణంలో భీమునిగుమ్మం, డా,, బిఆర్ అంబేద్కర్ జివియంసీ పాఠశాలలో శుక్రవారం నగర దర్శిని కార్యక్రమాన్ని జీవియంసి జోనల్ కమీషనర్ రాము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశాఖ అర్భన్‌జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర హాజరై ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందన్నారు. ఏ శాసన సభ్యులు చేయలేనంత అభివృద్ధి కార్యక్రమాలు పీలా గోవింద సత్యనారాయణ చేసారని, అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ రమేష్, సబ్బవరపు గణేష్, పిట్ల రాజు, కాయల ప్రసన్న , బొమ్మల దేవి, ఎస్ భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

# భూసంరక్షణ చర్యలు పాటించండి

పర్లాఖెముండి: మన మనుగడ ఆధారమైన, దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న భూమి సారాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకుని ఆరోగ్యంగా ఉంచాలని వ్యవసాయ విస్తరణాధికారి కోట్ని మాధవరావు తెలిపారు. జాతీయ భూసంరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం ఆర్.ఉదయగిరిలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2002లో తాయిలాండ్ మహరాజ్ సూచించిన మేరకు శాస్త్రవేత్తలు స్పందించారని, 2014 నుంచి ప్రపంచ భూసార సంరక్షణ ఆరోగ్యదినం పాటిస్తున్నారని చెప్పారు. రసాయనిక, క్రిమిసంహారిక మందులు, ఎరువుల కారణంగా భూమి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించి సేంద్రీయ ఎరువులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ డీడీ బిజయ్‌కుమార్ మహపాత్ర, వ్యవసాయ శాస్త్రవేత్త సంగ్రాం, ప్రసాంత్‌కుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెం పోలీసుల అదుపులో డ్రగ్స్ మాఫియా మూట అరెస్ట్ ..



కంచరపాలెం : విశాఖలో డ్రగ్స్ మాఫియా యథేచ్ఛగా మారుతుంది . టాస్కోఫర్స్ పోలీసులు విశాఖ నగర పరిసర ప్రాంతాల్లో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు . కంచరపాలెం, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో మందులు డాక్టర్ ఇచ్చిన మందుల చీటీ లేకుండా యువత మత్తులో దించే డ్రగ్స్ తరహా మందులను విక్రయిస్తున్న ముఠాను టాస్కోఫర్స్ పోలీసులు పట్టుకున్నారు .స్థానిక పోలీసులు సమాచారం మేరకు అనకాపల్లి ప్రాంతమునకు చెందిన కొణతాల నాగరాజు విశాఖ పరిసర ప్రాంతాల్లో కొన్ని మందుల షాపులతో ఒప్పందం కుదుర్చుకుని వాళ్ల వద్ద నుండి మత్తుతో కూడిన మందులను బయటకు తీసుకొచ్చి వైద్యుని సలహా లేకుండా వె%ద్యుని చీటీ లేకుండా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు నాగరాజును మరియు మందులు సరఫరా చేస్తున్న ముగ్గురు మెడికల్ షాప్ యజమానులు ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని కంచరపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు .అయితే ఇదిలా ఉండగా గతంలో కూడా నాగరాజుపై కంచరపాలెం పోలీస్ స్టేషన్లలో పలు కేసులు పలు కేసులున్నాయి.

ఇప్పటికయినా ఈ తరహా డ్రగ్స్ మాఫియా పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు .వారి వద్దనుండి 608 మత్తుతో కూడిన టాబ్లెట్స్ ను స్వాధీనం చేసుకున్నారు .

ఈ కేసును టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ వీ నారాయణ మూర్తి నేతృత్వంలో కంచరపాలెం పోలీస్ స్టేషన్ సీఐ తిరుపతిరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ డ్రైవ్ లో టాస్కోఫర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ..

# రాష్ట్రం కళల కాణాచి

గోపాలపూర్: ఉత్కళ వైభవం అద్వితీయమని, భిన్నసంస్క ృతుల మేలిమి కలయిక కళింగ కాగా ఇది కళల కాణాచి అని రాష్ట్ర గవర్నరు గణేశీలాల్ ప్రశంసల జల్లు కురిపించారు. విశ్వవిఖ్యాత బ్లాక్‌పగోడ ఆవరణలో ఐదు రోజుల కోణార్క్ న ృత్యోత్సవాల ముగింపు వేడుక బుధవారం రాత్రి ఏర్పాటైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ మన భాషలువేరైనా భావమొక్కటే. శాస్త్రీయ గాన న ృత్యాలు దేశ ప్రతిష్టగా ఈ ఉత్సవాల్లో అభినయించిన కళాకారులు మరోసారి చాటారని అన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి విశాలదేవ్, పూరీ కలెక్టరు జ్యోతిప్రకాష్ దాస్, ఎస్పీ సార్థక్ షడంగి తదితర అధికారులు పాల్గొన్నారు. ఐదు రోజుల న ృత్యోత్సవాల్లో పాల్గొన్న కళాకారులకు, చంద్రభాగ తీరంలో సైకతశిల్ప ప్రతిభ చూపినవారికి గవర్నరు ప్రశంసాపత్రాలు అందజేశారు.

చివరి రాత్రి కథక్ న ృత్య రవళులు: చివరి రాత్రి వేడుకల్లో భోపాల్(మధ్యప్రదేశ్)కు చెందిన కుముదిని లఖువా బ ృందం కళాకారుల కథక్ న ృత్యాలు సందర్శకులను ఓలలాడించాయి. దుర్గాస్తుతి, శ్రీక ృష్ణ రాసలీలలను అద్భుతంగా ప్రదర్శించారు. తర్వాత భువనేశ్వర్ డాన్స్ అకాడమీ ఒడిస్సీ న ృత్యకారుల దశావతార రూపకం, మాయా మోహిని, గజేంద్రమోక్షం ఇతివ ృత్తాలతో కూడిన నాట్యాలు సమ్మోహనం చేశాయి. కాగా చంద్రభాగ తీరంలో సైకతశిల్పులు తీర్చిదిద్దిన సందేశాత్మక సైకతశిల్పాలను గురువారం వరకు పర్యాటకులు తిలకించారు. కోణార్క్ ఉత్సవాలు విజయవంతమయ్యాయని, హాకీ కప్ ప్రపంచ క్రీడాకారులంతా వీక్షించారని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ క్షేత్రమ్‌లో గజలక్ష్మీకి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శనకేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో గజలక్ష్మీకి ప్రత్యేక పూజలు గావించారు.అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వేదమంత్రాల నడుమ గజలక్ష్మీదేవికి అర్చన, పంచామృతాభిషేకాలు గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ,ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ విలువలతో పనిచేయండి

## అధికారులకు పి.అశోక్‌జపతిరాజు హితవు



విజయనగరం: విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు సహాయం చేసేటప్పుడు మానవీయ కోణంలో పనిచేయాలని పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌జపతిరాజు అన్నారు. శుక్రవారం ఆనందగ జపతిరాజు ఆడిటోరియంలో కేంద్రప్రభుత్వం సామాజిక న్యాయం పాధికారిత మంత్రిత్వశాఖగుర్తించడిన అలిమ్‌కో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు పరికరాల పంపిణీ చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు శారీరకంగా బలహీను లైనప్ప టికీ మానసిక ధృడసంకల్పులని అన్నారు. జిల్లాలో 56 వేలమంది నిరక్షర్యాశ్యులను అక్షరాశ్యులుగా మార్చడం జరిగిందని దీనిపై నీతి అయోగ్ స్టడీ చేసిందని తెలిపారు. విభిన్నప్రతిభావంతులను ముందుకు నడపాలని అన్నారు. జిల్లా కలెెంకష్టర్ హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పథంలో నడవాలనంటే విఅ్యావ్యవస్థ చాలా ముఖ్యమని పిల్లల ఆసక్తి మేరకు వారిని చదివించి మానవతా విలువలు బోధించాలన్నారు. జిల్లలో 370 మంది ఎస్సీ విద్యర్థులకు డిఎస్‌సి కోచింగ్ ఇవ్వడం జరగుతుందని చెప్పారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ డా.శోభా స్వాతిరాణి మాట్లాడుతూ 1244 మంది విభిన్న ప్రతిభావంతులకు 74 లక్షల 99 వేల రూపాయల విలువగల పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని గతంలో జెడ్పీ నుంచి 400 మందికి 25లక్షల రూపాయల విలువగల పరికరాలు పంపిణీ చేశామన్నారు.

సమావేశంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే పి.నారాయణ స్వామి నాయుడు, విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, జెడ్పిటిసి సభ్యులు, సంయుక్త కలెక్టర్-2 సీతారామారావు, ఇర్ఓ జె.వి.మురళి, సదరు శాఖ సంక్షేమ అధికారిణి పద్మావతి, ఆలిమ్ అండ్ కో సంస్థ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 200 నుంచి రెండు వేల కాపీలు

రాష్ట్రంలోని ఏకైక బ్రెయిలీ ముద్రణాలయం బ్రహ్మపురలో ఉంది. ఈ ముద్రణాలయంలో 1990 నుంచి ఏటా బ్రెయిలీ లిపిలో కొత్త క్యాలెండర్ల ముద్రిస్తున్నామని సంచాలకుడు ప్రకాష్ నారాయణ రథ్ చెప్పారు. మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తొలినాళ్లలో 200 కాపీలు ముద్రించేవారమని, అంతకంతకూ పెరుగుతూ వచ్చిన డిమాండుతో ఈ ఏడాది 2 వేల క్యాలెండర్లు ముద్రించామని చెప్పారు. వీటిని రాష్ట్రంలోని అన్ని అంధుల పాఠశాలలు, అంధుల సంస్థలు, రాష్ట్రేతర ప్రాంతాల్లో ఉంటున్న అంధ అధికారులు, సర్వ శిక్ష్యా అభియాన్ పథకం కింద అంధ బోధకులు తదితరులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నిరుటి నుంచి సామాజిక భద్రత, దివ్యాంగుల సశక్తీకరణ గంజాం జిల్లా విభాగం క్యాలెండర్లను ముద్రించేందుకు ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు. క్యాలెండర్లలో మత్తు నివారణ దివ్యాంగుల కోసం వివిధ చట్టాలు తదితర అంశాలతోపాటు ఒడియా సాహిత్యంలో ప్రముఖ అంశాలు పొందుపరుస్తున్నామని వివరించారు.

# "మహిళా రత్నాలు "పుస్తకావిష్కరణ

విజయనగరం: పట్టణానికి చెందిన రచయిత సముద్రాల గురుప్రసాద్ రాసిన మహిళా రత్నాలు పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి ఆవిష్కరించారు. శుక్రవారం ఉదయం విజయనగరంలో ఆమె పర్యటించిన నేపథ్యంలో పుస్తకాన్ని ఆవిష్కరించి నేడు మహిళలు అన్ని రంగాల్లోను ముందంజలో ఉన్నారని, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి మాట్లాడుతూ మదర్ థెరిస్సా, సిస్టర్ నివేదిత వంటి 25 మంది మహిళల జీవితవిశేషాలతో పుస్తకం బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇస్లాం ధర్మం మంచినే బోధించింది'

రాయగడ : ప్రతీ మహ్మదీయుడు మంచి ఆలోచనాపరుడు కావాలని, తన వద్ద ఉన్న సంపదను లేనివారికి పంచాలన్న మంచి విషయాలను ఇస్లాం అందించిందని ఉత్తరప్రదేశ్ నుంచి పట్టణానికి వచ్చిన జనాబ్ అజ్‌రహాల్ ఖాదరీ అన్నారు. నెహ్రూనగర్ సున్నీ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జషన్-ఈ-ఈద్ మిలన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. షేక్ అజీజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహ్మదీయ మతపెద్దలు షేక్ అజో, జాఫర్ ఖాన్, అబ్దుల్ ఖాన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. పెద్దసంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు.

# బాబు పాలనపై నమ్మకం ప్రజల్లో లేదు: ఎమ్మెల్సీ కోలగట్ల



విజయనగరం: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజలు నమ్మకం కోల్పోయారని రాజకీయాలంటే చులకన ఏహ్యాభావం నెలకొందని ఎంఎల్‌సి మరియు వైయస్సాఆర్ సి.పి. ఉత్తరాధ్ర కన్వీనర్ కోలగట్ల వీరబధ్రస్వామి ఎద్దేవా చేశారు. శుక్రవారం గృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం తిరుపతిలో డిఎస్సీ అభ్యర్థులు తిరుపతి వెళ్ళి తనని కలిసి తమ గోడు చెబుతుండగా తమషా చేస్తున్నారా? బీ..కేర్ ఫుల్ అని తిడుతూ అరెస్టులు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే నాయి బ్రాహ్మణుల విషయంలో కూడా జరిగిందన్నారు. ఆంధ్రప్రజానీకం తలదించుకునే విధంగా వారు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

అవినీతి చేసి సంపాదించిన సొమ్ముతో ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు.

# మహిళా కానిస్టేబుళ్లతో శక్తి టీమ్

విజయవాడలో కొత్తగా ఏర్పాటైన శక్తి టీమ్



మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా ఈ శక్తి టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ బృందంలో మొత్తం 17 మంది సభ్యులు ఉంటారు. నగరంలోని ఆకతాయిల భరతం పట్టనుంది ఈ బృందం. ఔను. మీరు చూస్తున్న ఫొటో నిజమే. వాళ్లు ఆంధ్రా పోలీసులే. మహిళా కానిస్టేబుళ్లు. ఆ డ్రెస్, స్టైల్, కారు, సైకిళ్లు అన్నీ చూసి ఎక్కడో అనుకోవాల్సిన పనిలేదు. ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు పెట్రోలింగ్ కోసం కొత్త మోడల్ ప్రవేశపెట్టారు. విజయవాడలో మహిళా కానిస్టేబుళ్లు ఇలా కొత్త కొత్తగా కనిపించారు. విజయవాడ నగరంలో మహిళా కానిస్టేబుళ్లతో పహారా నిర్వహించాలని పోలీసు శాఖ నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా వారి కోసం కొత్తగా డ్రెస్ డిజైన్ చేయించారు. విదేశాల్లో, సినిమాల్లో చూపించినట్టు వారి కోసం సైకిళ్లు కొన్నారు. ఆ తర్వాత అసలు ప్రోగ్రాం స్టార్ట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆర్పీ ఠాకూర్ ఆదేశాలతో విజయవాడ డీసీపీ (క్రైమ్) రాజకుమారి ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లతో శక్తి టీమ్ ఏర్పాటు చేశారు. వారికి బ్యాటరీతో నడిచే సైకిళ్లను అందించారు. విజయవాడ నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద వీరు పెట్రోలింగ్ చేస్తుంటారు. అలాగే, మరికొందరు మహిళా కానిస్టేబుళ్లు కారులో పహారా కాస్తుంటారు.

# 9న బ్రహ్మపురలో హిందూ సమ్మేళనం



బ్రహ్మపుర : అయోధ్యలో రామ మందిరం నిర్మాణం లక్ష్యంతో ఈనెల 9వ తేదీన బ్రహ్మపురలో భారీ ఎత్తున హిందూ సమ్మేళనం జరుగుతుందని, దీనికి యాభై వేల మంది హాజరవుతారని అంచనాగా పెట్టుకున్నా మని విశ్వ హిందూ పరిషత్(వీహెచ్‌పీ) నాయకుడు ప్రశాంత పండా చెప్పారు. స్థానిక పాణిట్యాంకు రోడ్డులోని అభినందన కల్యాణ మంటపంలో వీహెచ్‌పీ గంజాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర శివారున ఖొజురియాలోని చంద్రచుడేశ్వర మందిరం ఆవరణలో జరగనున్న హిందూ సమ్మేళనానికి గంజాం, గజపతి, కొంధమాల్, ఘుముసురల నుంచి రామ భక్తులు, ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. అయోధ్య రామ మందిరం వివాదంపై అత్యున్నత న్యాయ స్థానం త్వరగా తన తీర్పును వెల్లడించాలని, కేంద్రం రానున్న పార్లమెంటు సమావేశాల్లో దీనిపై తక్షణ నిర్ణయం తీసుకోవాలన్న డిమాండుతో ఈ సమ్మేళనం జరుపుతున్నామని అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణంపై ఈ ఏడు నవంబరులో రాష్ట్ర గవర్నరుకు వినతిపత్రం అందజేశామని చెప్పారు. బ్రహ్మపురలో తొలి హిందూ సమ్మేళనం జరుపుతున్నామని, తర్వాత భువనేశ్వర్, బాలేశ్వర్‌లలోనూ హిందూ సమ్మేళనాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని ఆయన వివరించారు. సమావేశంలో వీహెచ్‌పీ నాయకులు ప్రియనాథ్ శర్మ, రమాకాంత రథ్, అశోక్ కుమార్ పాళొ, భవానీ శంకర్ దాస్, అరుణ్ ప్రసాద్ పాఢి పాల్గొన్నారు.

# డస్ట్‌బిన్ రహిత నగరంగా విశాఖపట్నం

**31వ వార్డులో పర్యటన - చెత్తసేకరణ పరిశీలన .. ప్రతిఇల్లు - అపార్ట్‌మెంట్ వాసి తడి-పొడి చెత్త వేరుచేయాలి**

**వాటర్ -యుజిడి పైపులు సక్రమంగా నిర్వహించాలి .. జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: డస్ట్‌బిన్ రహిత నగరంగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. నాలుగవ జోన్ 31వ వార్డు కార్యాలయంలో హాజరు పరిశిలించి సెట్ ద్వారా సూచనలు చేశారు. ప్రతి గృహయజమాని - అపార్ట్‌మెంట్ వాసులు తడి చెత్తను ఒక బుట్టలో పొడి చెత్తను వేరోక బుట్టలో వేసి కార్మికులకు అందజేయాలని పేర్కొన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు తడి చెత్తను ఒక బాస్కెట్‌లో పొడి చెత్తను వేరోక బాస్కెట్‌లో వేస్తే పారిశుధ్య కార్మికులు చెత్తను తీసుకోంటారని వెల్లడించారు.

తాగునీటికోళాయిలు - యుజిడి కనెక్షన్లను తప్పనిసరిగా, సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. డబ్బులు చెల్లించినప్పటికి కోళాయి కనెక్షన్ బిగించకుండా బయట కనెక్షన్ ఇచ్చారని తెలియజేయగా ఫిట్టర్‌కు నెల జీతం ఆపు జేయవలసినదిగా కమిషనర్ ఆదేశించారు. ప్రజలు చెత్తను కాలువలు-గెడ్డలలో వేయకుండా చూడాలని కోరారు. అందుకోసం సాధికారమిత్రల సహకారాన్ని తీసుకోని ప్రజలను చైతన్యవంతం చేయవలసినదిగా పేర్కోన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తించడం ద్వారా 31వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దినందుకు జోనల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పారిశుధ్య కార్మికులను అభినందించారు.

పర్యటనలో ట్రెయినీ కలెక్టర్ కె.దినేష్‌కుమార్, జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఇ.ఇ నరశింహారావు, టి.పి.ఓ విజయకుమార్, ఝాన్సీ తదితరులు పాల్గోన్నారు.

## 10న చిత్రగీతాల పోటీలు

విశాఖపట్నంః ఈ నెల 10న స్వరాగమాలిక ఆర్కెస్ట్రా వ్యవస్థాపకుడు, గాయకులు పి.ఎస్.ఎస్. కుమార్ స్మారక సినిమా పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు విశాఖ కళా కారుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కె.జనార్థన్ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీ న ఉదయం 10 గంటలకు సూర్యాభాగ్ వద్ద గల వైశాఖి జల ఉద్యానవనంలో చిత్రగీతాల పోటీలు ప్రారంభమవుతాయన్నారు. 5 నుంచి 15 ఏళ్లలోపువారికి జూనియర్లను, 15 ఏళ్లు పైబడిన వారికి సీనియర్స్‌గాను విభజించి పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు 16వ తేదీన ముడసర్లోవలో జరిగే కళాకారుల పిక్నిక్‌లో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులంద జేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల గాయనీ గాయకులు పోటీలకు గంట ముందు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 98480 68536 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## వివేకానందలో భారత సైనిక దళాల పతాక దినోత్సవం

విశాఖపట్నం: స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలో శుక్రవారం భారత సైనిక దళాల పతాక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ పాఠశాల ఆవరణలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ భారత సాయుధ దళాల సిబ్బంది సంక్షేమానికి భారత ప్రజల నుంచి నిధులు సేకరణకు ఈ దినోత్సవం అంకితమివ్వబడిందని, ఇది భారత దేశంలో డిసెంబరు 7, 1949 నుంచి నిర్వహిస్తున్నారన్నారు. మన దేశం స్వాతంత్ర్యం సాధించిన వెంటనే దేశ రక్షణ సిబ్బంది యొక్క సంక్షేమాన్ని గుర్తించి 1949 ఆగష్టు 28న ఒక కమిటీ ఏర్పాటయ్యిందన్నారు. ఈ కమిటీ ప్రతి ఏటా డిసెంబరు 7న భారత సైనిక దళాల పతాక దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. అప్పటి నుంచి ఈ పతాక దినోత్సవం మనమందరం నిర్వహించు కుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తగరపువలసలో టీడీపీ సభ్యత్వ నమోదు

భీమునిపట్నం : తగరపువలస డివిజన్ 1వవార్డు లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమమును తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసారని రాబోయే ఎన్నికల్లో టీడీపీ ని బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు చంద్రమౌళి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవ్వ వెంకటరావు,టీడీపీ నాయకులు బోర సూర్యనారాయణ రెడ్డి, తమ్మిన సూరిబాబు,జీరు ఆదిబాబు ,టి. అప్పలరాజు, నరవ రామారావు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు

భీమునిపట్నం: గ్రామ స్వరాజ్య సమితి అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ సి.ఇ.ఇ.జి.ఐ.ఆర్ ఆద్వర్యంలో వాతావరణ మార్పుల పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో బాగంగా బారత తూర్పు తీర ప్రాంతాలలోని సముద్రాల వ్యర్థాల నివారణ మరియు వాతావరణ మార్పుల అంశంపైన స్థానిక మహాత్మా గాంధీ వు.పి స్కూల్ పిల్లలచే భీమిలి బీచ్ ఒడ్డున పరిశు భ్రత చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ ఎస్.కె. ఎస్.జి.శరత్ చంద్ మాట్లాడుతూ ఈ వ్యర్థాలు తీర ప్రాంతంలో పారవేయడం వలన మత్స్య సంపద ప్రమాదాలకు గురి అవుతుందని అలాగే బీచ్ పరిశుభ్రత అనేది మన అందరి బాద్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సమితి ప్రతినిధులు నరేష్, శంకర్, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13 నుంచి అంతర్ జిల్లాల చిల్డ్రన్ ఫెస్టివల్

విశాఖపట్నం: ఈనెల 13 నుంచి శ్రీరామ చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల చిల్డ్రన్ ఫెస్టివల్ -2018కు సంబంధించి పోటీల వివరాలను ప్రముఖ విద్యావేత్త సిఎన్ రావు శుక్రవారం ఉదయం విశాఖలోని లాసెన్స్‌బే కాలనీలో విడుదల చేశారు.

డిసెంబర్ 13 చిత్రలేఖనం, వ్యాసరచన, తెలుగు కథలు, పౌరాణిక, సాంఘిక ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ పోటీలు జరుగుతాయి. 14వ తేదీన కథారచన, తెలుగు పద్యాలు, శాస్త్రీయ, జానపద (వ్యక్తిగత, బృంద) నృత్యాలు ఉంటాయి. 15వ తేదీన లఘు నాటికలు, వక్తృత్వం, దేశభక్తి గేయాలు (వ్యక్తిగత, బృంద) పోటీలు అదే రోజు సాయంత్రం విజేతలకు బహుమతులు ఇస్తారు. చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు సంబంధించిన అంశాలను డిసెంబర్ 8వ తేదీన ప్రకటిస్తారు. పూర్తి వివరాలకు వేదుల మధురవాణి, కార్యదర్శి, శ్రీరామ చారిటబుల్ ట్రస్టు, సెల్ 9441140375, 7382090399, 9493789089 సంప్రదించవచ్చును.

## కిలగాడ పిహెచ్‌సిని తెరిపించాలి

విశాఖపట్నం జిల్లా, ముంచింగిపుట్టు మండలం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గత వారం రోజుల క్రితం మూసివేశారు. దీనిని లబ్బూరు పిహెచ్‌సిలో విలీనం చేసినట్లు ప్రచారం జరుగుతుంది. దీనివల్ల కిలగాడ పిహెచ్‌సి పరిధిలో వున్న 50 గ్రామాల గిరిజన ప్రజలు, పిహెచ్‌సి ప్రక్కనే ఉన్న హైస్కూల్, హాస్టల్ పిల్లలు వైద్యానికి దూరమౌతున్నారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి లోకనాధం పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటికే వైద్యం అందక గిరిజనుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఏ చిన్న జ్వరం వచ్చినా అర్థాంతరంగా తనువుచాలిస్తున్న ఘటనలు అనేకం వున్నాయన్నారు.

2015కి ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కిలగాడ పంచాయితీ కార్యాలయంలో నడిచేది. 2015లో ఐటిడిఎ పి.ఒగా వున్న హరినారాయణ రూ.20లక్షల రూపాయలు మంజూరు చేసి నూతన భవనం నిర్మించారు. ఇప్పుడు ఆ భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నడుపుతున్నారు. అది సరిపోవడం లేదని కిలగాడ మెయిన్ రోడ్డులో మరో భవనం నిర్మాణం జరుగుంది. కొన్ని ప్రాంతాల్లో సొంత భవనాలు లేక యిబ్బందులు పడుతుంటే, భవనం వున్న ఈ పిహెచ్‌సిని మూసివేయడం పట్ల ప్రజలు తీవ్రమైన నిరాశతో వున్నారు. మా పార్టీ ఆధ్వర్యంలో నేను మండల నాయకులు పిహెచ్‌సిని సందర్శించడం జరిగింది. ఈ విషయంపై గ్రామ ప్రజలందరూ తీవ్ర ఆగ్రహంతో వున్నారు. మీరు వెంటనే జోక్యం చేసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పునరుద్దరించి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నామని ఆయన తెలిపారు.

## వైఎస్ జగన్‌ని కలిసిన పలకా రవి



అనకాపల్లి : అనకాపల్లికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం కలిసారు. శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి సమీపంలో పాదయాత్రలో ఉన్న, జగన్మోహన్‌రెడ్డిని కలిసి ఆయనతో అడుగుల్లో అడుగు వేసారు. ఇటీవల పార్టీలో చేరిన పలక రవిని అనకాపల్లి సమన్వయకర్త గుడివాడ అమర్‌నాధ్ జగన్‌కి పరిచయం చేసారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, ఈసందర్భంగా జగన్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను నమోదులో అక్రమాలకు పాల్పడితే చర్యలు

**జీవీఎంసీ జోన్-4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి**



కంచరపాలెంః ఆస్తి పన్ను నమోదులో జీవీఎంసీ సిబ్బంది అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి పేర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 38 ,39 ,40 ,41 వ వార్డుల్లో పర్యటించిన ఆయన ఆయా వార్డు కార్యాలయాల్లో ఆర్ .ఐ , వార్డు బిల్ కలెక్టర్‌లతో సమీక్షించారు . ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఆస్తి పన్ను విధింపులో వార్డునకు సంబంధించి బిల్ కలెక్టర్లను సంప్రదించాలని, లేనిపక్షంలో జోనల్ కార్యాలయంలోనైనా ఆస్తి పన్ను నమోదు చేసుకోవాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు . అంతకుముందు జోన్ -4 పరిది వార్డుల వారీగా నూతనంగా విధించిన ఆస్తి పన్ను దస్త్రాలను పరిశీలించారు . కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు శివకుమార్ , రాజ్య లక్ష్మి వార్డు బిల్ కలెక్టర్‌లు పాల్గొన్నారు .

## 2017-18 ఆడిట్‌కు రికార్డులు అందజేయండి

**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: జివియంసిలో అందరు హెచ్.ఓ.డిలు, జోనల్ కమిషనర్లు, ఆడిట్‌కు రికార్డులను చెక్‌లిస్టుల ప్రకారం అందజేసి పూర్తి చేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆడిట్ విభాగం ప్రాంతీయ ఉపసంచాలకులు హరి ప్రకాష్ ప్రతి మూడు నెలలుకొకసారి ఆడిట్‌ను 4 లేదా 5 నెలలులోగా పూర్తి చేయడం ద్వారా సంబంధిత విభాగాధిపతుల బాధ్యత తీరుతుందని వెల్లడించారు. తనఛాంబర్‌లో ఆడిట్‌పై అధికారులతో కమిషనర్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, ఆదాయం వివిధ పథకాలనుంచి వచ్చే గ్రాంట్స్ ను వ్యయం చేయడం ద్వారా అకౌంట్స్‌ను సమయానుకూలంగా ఆడిట్ చేయాలని కోరారు. అందరు విభాగాధిపతులు, జోనల్ కమిషనర్లు , ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, ప్రజారోగ్యం మరియు పరిపాలన విభాగాల అధికారులు చెక్ లిస్టు ప్రకారం తగు బాధ్యతగా ఆడిట్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం సెటిల్‌మెంట్ ఆఫ్ ఆడిట్ అభ్యంతరాల పై సమావేశం నిర్వహించి పరిష్కరించుకోవాలని సూచించారు.

సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కె.దినేష్‌కుమార్, అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, వి విజయ్‌మనోహర్ , సి.యం. ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, వ్యయపరిశీలకులు వై.మంగపతిరావు, డిసిఆర్ సోమన్నారాయణ, సిసిపి విద్యుల్లత, ఏడిహెచ్ దామోదర్ అందరు యస్.ఇలు, ఇ.ఇలు, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే పీలా అక్రమాస్తులపై న్యాయపోరాటం చేస్తా

**జనసేన సీతారాం ప్రకటన**



అనకాపల్లి : అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ నాలుగున్నరేళ్ల పాలనలో ఆయన చేసిన అక్రమాలు, గడిస్తున్న అక్రమాస్తులుపై న్యాయపోరాటం చేస్తానని, జనసేన నాయకులు కొణతాల సీతారాం ప్రకటించారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీసం తన పక్కన ఉన్న కార్యకర్తల ఎదుగుదలను కూడా ఓర్వలేని ఎమ్మెల్యేకు తనపై విమర్శలు చేసే స్థాయి లేదన్నారు.సమాజ సేవే లక్ష్యంగా పవన్‌కళ్యాణ్ ఆశయ సాధన కోసం ముందుకు సాగుతున్న తనను ఇబ్బందులు పెట్టేందుకు ఎమ్మెల్యే ఎన్నికుట్రులు పన్ను తున్నాడో అందరికీ తెలిసిందేనన్నారు. రైల్వేస్టేషన్‌లో నూకాంబిక అమ్మవారి భూమి పూజకు తాను హాజరవ్వడాన్ని కూడా రాజకీయం చేసి ఎంపీని అడ్డుపెట్టుకొని తనపై రైల్వే అధికార్లతో కేసు పెట్టేందుకు పన్నాగం పన్నారని ఆరోపించారు. కానీ ఇలాంటి దిగజారుడు బెదిరింపులకు భయపడే స్థితిలో తాను లేననే విషయాన్ని ఎమ్మెల్యే తెలుసుకోవాల్సిఉందన్నారు.

ప్రస్తుతం తాను గల్లీ రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఢిల్లీలో తనకున్న పరపతి ఎంతటిదో వాకబ్ చేస్తే తెలుస్తుందన్నారు.

నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని టిడిపి కార్యాలయంగా మార్చడమే కాకుండా అమ్మవారి బంగారు కిరీటం పేరిట , ప్రజలనుండి లక్షల రూపాయలు దండుకున్న ఎమ్మెల్యే గోవింద్‌కు అమ్మవారిని గూర్చి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇంకోకసారి తమపై కుతంత్రాలు చేయాలనుకుంటే కబడ్ధారని, ఎమ్మెల్యే పీలా గోవింద్‌ను , సీతారామ్ హెచ్చరించారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు గాడేపల్లి.వెంకట్రావు ఆద్వర్యంలో యడవల్లి.చంటి,చెళ్ళపిళ్ళ. ప్రసాద్ శర్మ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, ఏసి ఈరంకి. జగన్నాధరావు, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, సూపరింటెండెంట్ గొల్లు.సత్యనారాయణ, సీసీ గణపతి మరియు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ద,ప్రసాదాలు అందజేసారు.

## నేడు ఘంటసాల, రామకృష్ణ స్వరార్చన

**పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎయు విసి జి.నాగేశ్వరరావు**



విశాఖపట్నంః ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 8న ఘంటసాల, వి.రామకృష్ణ స్వరార్చన పేరిట సినీ సంగీత విభావరి నిర్వహిస్తు న్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. శుక్రవారం ఎయు క్యాంపస్‌లో ఉన్న విసి నివాసంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సినీ సంగీత విభావరితోపాటు జానపద నృత్యాలు, మిమిక్రీ వంటి ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా గాయకులు వైజాగ్ రామకృష్ణ కళామిత్ర, ప్రముఖ రచయిత్రి చెక్కా రమాదేవికి ఆత్మీయ పురస్కారం అందజేస్తున్నామన్నారు. 8న సాయంత్రం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎయు విసి ఆచార్య గొల్లపల్లి నాగేశ్వరరావు, సెంచూరియన్ యూనివర్సిటీ విసి డా॥ జి.ఎస్.ఎన్.రాజు, రాజ్యసభ మాజీ సభ్యులు పద్మశ్రీ డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వైకాపా విశాఖ లోక్‌సభ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ తదితరులు హాజరు అవుతారన్నారు. కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్య నారాయణ, షిర్డీ సాయి లా కాలేజ్ కరస్పాండెంట్స్ పెంటకోట వెంకటరావు, ప్రముఖ సంఘసేవకులు బి.తిరుపతిరాజులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటాలు ఏర్పాటు

దేవరా పల్లి : అంబేద్కర్ 62వ వర్దంతిని పురస్కరించుకుని దేవరాపల్లి అంబేద్కర్ యూత్ సంఘము అధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయంలో ,ప్రవేటు ,ప్రభుత్వ విద్యాలయాలకు అంబేద్కర్ చిత్ర పటాలను పంపిణీ చేసి ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా సంఘము అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశం ఒక లౌకిక ,ప్రజాతంత్ర ,సోషలిస్టు దేశంగా ఎదగాలని ,కుల వివక్షత ,లైంగిక వివక్షత అంతం కావాలని ,అన్ని మతాల ,అన్ని భాషల ప్రజలు సామరస్యంగా సమైక్య భావనతో ముందుకుసాగాలని అభిలచించారు ,తపించారన్నారు .అటువంటి మహనీయుడు అంబేద్కర్ ఆశయాలకు నేడు పాలక వర్గలు తూట్లు పొడుస్తున్నారని అయన అరోపించారు .భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు పరిసక్షించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు .ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు కె .సన్నిబాబు ,ఎం అప్పారావు ,కె .అప్పారావు (ఐ కె పి )కె .నాగభూషణం , కొండలరావు ,కె .అచ్చిబాబు ,ఏలుసురి అప్పారావు ,కె . రవి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు .

## జంగం కుటుంబీకుల ఆత్మీయ కలయిక



అనకాపల్లి: పట్టణానికి చెందిన జంగం కుటుంబీకుల ఆత్మీయ వన భోజన కలయిక ఈనెల 9న చోడవరం మండలంలోని ముద్దుర్తి గ్రామంలో ఉన్న సంఘమేశ్వర ఆలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని ప్రచార కార్యదర్శి లోకనాధం రఘునాధ్ విలేకర్లకు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈసందర్భంగా రాష్ట్ర జంగల సంఘం అధ్యక్షులు పి. కోటీశ్వరరావు, విచ్చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీలు, వివాహ పరిచయవేదిక, శివపూజ ఆరాధన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి జంగం కుటుంబ సభ్యులు హాజరు కావాలని కోరారు. పతివాడ వరహామూర్తి, నంది కాశి, అత్తిలి శ్రీనివాసరావు, నంది గోపి, అత్తిలి మోహన్, కోరుకొండ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో కేంద్ర బృందం తనిఖీలు



మాకవరపాలెం ; మాకవరపాలెం మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం కేంద్రబృందం సభ్యులు పర్యటించి, అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. మండలంలోని శెట్టిపాలెం, బీమబోయినపాలెం, సీతన్న అగ్రహారం, లచ్చన్నపాలెం, గిడుతూరు గ్రామాల్లో కేంద్రబృందం సభ్యులు పర్యటించి, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, రికార్డుల నిర్వాహణ, చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు అందించే పౌష్టికాహారం, సిబ్బంది తీరు తదితర వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రబృంద సభ్యులు ఫరూన్ జి ఖాన్, కోటవురట్ల ఐసీడీయస్ సీడీపీవో శాంతిప్రియ, పర్యవేక్షకులు సత్యవతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

### ఓటు.. ప్రజల తీర్పు

తెలంగాణ ప్రజలు తమ ఓటు ద్వారా తమ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవలసిన కీలకమైన రోజు ఇది. దశాబ్దాలు పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, నాలుగున్నరేండ్లుగా ఎంతో కృషి చేసి సాగిస్తున్న అభివృద్ధి నిలుపుకోవడమనేది ప్రజల తీర్పుపై ఆధారపడి ఉన్నది. ప్రజలు తమ తీర్పు ఇచ్చే ముందు నాలుగేండ్లలో తెలంగాణ స్వపరిపాలన సాధించింది ఏమున్నది, ఇంకా సాగవలసింది ఏ దారులలో అనే స్పష్టత పొందవలసి ఉన్నది. తెలంగాణ రాష్ట్రం అవతరించడానికి ముందు ఇక్కడి సమాజం పరాయి పాలనలో అన్నివిధాలా అణిచివేతకు గురైంది. రైతులు విత్తనాలు, ఎరువుల కోసం కూడా క్యూలో నిలబడవలసి వచ్చేది. లాఠీదెబ్బలు కూడా తినవలసిన దుర్గతి పట్టింది. ఊరూరా ఆకలి కేకలు వినిపించేవి. కరెంటు ఉండదు, నీళ్ళు ఉండవు. చట్టబద్ధ పాలన లేకపోగా, ముఠాలదే రాజ్యం. మన భూమి మన చేతిలో ఉంటుందనే హామీ లేదు. భూ ఆక్రమణదారులు చెలరేగిపోయేవారు. పాలు కల్తీ, పసుపు కల్తీ, నూనెల కల్తీ, అయినా అడిగే దిక్కులేదు. మంచినీళ్ళు దొరుకవు కానీ, కల్తీ సారా, గుడుంబా పుష్కలం. కొత్త రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న అరాచక పరిస్థితులు ఇవి. పరాయి పాలకులు తామేదో గొప్పగా పాలించినట్టుగా చెప్పుకుంటూ, తెలంగాణ వస్తే చీకటి అలుముకుంటుందని, మనకు స్వపరిపాలన చేతకాదని పరాయిశక్తులు ఎద్దేవా చేశారు. కానీ ఇందుకు భిన్నంగా తెలంగాణ ప్రజలు కొత్త రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ చేతిలో పెట్టారు. ఉద్యమనాయకుడే మొదటి పరిపాలకునిగా సమర్థవంతమైన పరిపాలన అందించారు. తెలంగాణ వస్తే జరిగే అభివృద్ధి ఏమిటో ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ నాలుగేండ్ల స్వపరిపాలన సగర్వంగా సాగిందని చాటుకుంటున్న నేపథ్యంలో విజయ గర్వంతో ఇప్పుడు ఎన్నికలకు పోతున్నాం. సాధించిన విజయాలను మన తీర్పు ద్వారా సగర్వంగాచాటుకోవలసిన తరుణమిది. ఈ నాలుగున్నరేండ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెంది దేశంలో అత్యంత ఆర్థికాభివృద్ధి సాధించిన రాష్ట్రంగా ప్రథమ స్థానంలో నిలిచింది. నాయకుడు చిత్తశుద్ధితో కృషి చేస్తే అన్ని సమస్యలకు మౌలిక పరిష్కారాలు సాధించవచ్చునని నిరూపించింది. దాదాపు అన్నిరంగాలలో జాతీయస్థాయిలో అవార్డులు గెలుచుకొని కొత్త రాష్ట్రమైనా గొప్ప రాష్ట్రమనే భావనను జాతీయస్థాయిలో కలిగించింది. తెలంగాణ వస్తే ఏమి సాధిస్తారనే మందమతుల నోటికి తాళమేసే విధంగా పరిపాలన సాగింది. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కొత్త రాష్ట్రంలో మేము సాధించనిది ఏమున్నదని ఎదురు సవాలు విసురుతున్నారు. ఇంటింటికీ మంచినీరు అందించే మిషన్ భగీరథ వంటి అద్భుత ప్రయోగం దేశంలో మరెక్కడైనా సాగిందా? వచ్చే తరాలకు కూడా కరువు కాటమంటే తెలువకుండా చేసే, కాళేశ్వరం వంటి నీటి పారుదల వ్యవస్థ ప్రపంచస్థాయి అద్భుతం. ఎక్కడి నీళ్ళు అక్కడ ఒడిసిపట్టుకొని నిలువ చేసే చెరువుల వ్యవస్థ పునరుద్ధరణ- ప్రపంచమంతా ఘోషిస్తున్న సుస్థిర జీవన విధానానికి మచ్చుతునక. గురుకులాలలో వేలాదిమంది దళిత గిరిజన విద్యార్థులు ఎదిగి వచ్చి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి పతాకాలను ఎగురవేస్తున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో తెలంగాణ వారు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. అంతర్జాతీయ అధ్యయనవేత్తలు వచ్చి మన పథకాలను పరిశీలిస్తున్నారు. తెలంగాణ వారికి స్వపరిపాలన చేతకాదని ఇప్పుడెవరైనా అనగలరా? బుడిబుడి నడకల వయసులోనే ఇన్ని అద్భుతాలు సాధించాం. అయినా బంగారు తెలంగాణ నిర్మాణానికి ఇప్పటి వరకు పునాదులు మాత్రమే పడ్డాయి. సాగవలసిన ప్రయాణం ఇంకా ఎంతో ఉన్నది. అలసత్వం వహిస్తే మొదటికే మోసం జరిగే ప్రమాదం పొంచి ఉన్నది. ఈ ఎన్నికలలో రాజకీయ రంగం రెండు శిబిరాలుగా మోహరించి పోయి ఉంది. అయితే అయోమయంగా మాత్రం లేదు. ఎవరు ప్రజల పక్షమనేది స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నది. ఒకవైపు మన జాతి అస్తిత్వాన్ని పరిరక్షించుకోవాలని తపన పడుతున్న తెలంగాణ శక్తులు నిలబడి ఉన్నాయి. మరోవైపు తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బకొట్టి దొడ్డిదారిన పరాయి పెత్తనాన్ని సాగించాలనే కుట్రదారులు ఉన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తెలంగాణ శక్తులను గెలిపించుకోకపోతే, మళ్ళా పరాయి పెత్తనంలోకి జారిపోయే ప్రమాదం పొంచి ఉన్నది. స్వపరిపాలనలో ఎంతో ప్రగతి సాధించినప్పటికీ, తెలంగాణ ఇప్పటికీ చౌరస్తాలో నిలబడి ఉన్నది. విభజన చట్టంలోని కొన్ని అంశాల మూలంగా ఇంకా అనేక సవాళ్ళు మనముందున్నాయి. తెలంగాణ రాష్ట్రం తరపున పోరాడే నాయకుడు ఉంటే తప్ప సంపూర్ణ తెలంగాణ సాధించుకోలేము. మరోవైపు పరాయిశక్తులు పొంచి ఉన్నాయి. వాటి కుట్రలను తిప్పికొడితే తప్ప మన అస్తిత్వాన్ని కాపాడుకొని బంగారు తెలంగాణ నిర్మించుకోలేము.

## రోడ్డుకు ఆటంకం చేస్తున్న
# అటవీ అధికారులపై గిరిజనుల మండిపాటు

- చోడవరం అటవీశాఖ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన గిరిపుత్రులు
- రహదారి సౌకర్యం లేక వైద్యం, విద్యుత్తుకు ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలు



చోడవరం అటవీశాఖ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన ఆదివాసి గిరిపుత్రులు

చోడవరం : విశాఖ ఏజన్సీ అనంతగిరి మండలం పినకోట, జీనబాడు పంచాయితీ పరిధిలోగల గుమ్మంతి, రాచకీలం, రెడ్డపాడు, బొయితిలి, కరకవలస, బొడ్డు మామిడి గ్రామాలకు వెళ్లెడి రోడ్డును ఫారెస్టు అధికారులు అడ్డుకోవడంపై ఆదివాసీ గిరిజనులు శుక్రవారం చోడవరం అటవీశాఖ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్బంగా సీదరి సుధాకర్ మాట్లాడుతూ 2011-12లో బల్లగర్వు నుండి బొయితిలి వరకు ఉపాధి హామీ పథకం క్రింద రోడ్డు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సుమారు కోటి రూపాయిల నిధులు మంజూరు చేసిందన్నారు. అప్పట్లో ఆ రోడ్డుకు అటవీశాఖ అధికారులు పర్మిషన్ ఇచ్చినప్పటికి, రోడ్డు పనులకు ఆటంకం పరుస్తున్నారన్నారు. రోడ్డు నిర్మిస్తే అడవికి ప్రమాదమని స్దానిక ఫారెస్టు సెక్షన్ అధికారులు అడ్డు తగలడంతో ప్రభుత్వ నిధులు వెనక్కి మళ్లాయని తెలిపారు. రహదారి సౌకర్యం లేక నేటికీ ఇక్కడి గిరిజన గ్రామాల్లో విద్యుత్తు, వైద్యం అందక ప్రజలు అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. వైద్యం కోసం డోలీ మోత తప్పనిసరి అయ్యిందని తెలియజేసారు. గిరిజనుల గ్రామాలకు రహదారి "పూజారి వరమిచ్చినా దేవుడు కరుణించ లేదు" అన్న ఛందంగా తయారయ్యిందని గిరిపుత్రులు తమ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మార్గంలో రహదారి నిర్మాణం వలన అడవికి ఎటువంటి ప్రమాదముండదని అధికారులు తెలియజేసినప్పటికి, ప్రాంతీయ అటవీ సెక్షన్ అధికారులు పదే పదే అడ్డు తగులుతుండటంతో రోడ్డు వేయడానికి ఎవరూ ముందుకు రావటం లేదని తెలియజేసారు. నేటికైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని గిరి గ్రామాల రహదారికి ఆటంకం కలగజేయవద్దని, ఆటంక పరిస్తే తమ ఆందోళన ఉధృతం చేస్తామని వారు తెలియజేసారు. ఈ సందర్బంగా చోడవరం అటవీశాఖ అధికారి (రేంజర్) బి.రామనరేష్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో గెమ్మి జమ్ములు, కొరువాడ గోవిందరావు, డి.వెంకన్న, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులున్నారు.



దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ సంస్థగా ఘనత సాధించిన ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ రైతులకు విశిష్ట సేవలందించేందుకు అమలు చేస్తున్న అత్యాధునిక విధానాలను అధ్యయనం చేసేందుకు హర్యానా ప్రభుత్వ ప్రతినిధుల బృందం శుక్రవారం ఏపీఈపీడీసీఎల్‌కు విచ్చేశారు.

## మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసిన ఎండిఎం మహిళ కార్మికులు

- మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటు పరం చేయొద్దు ...
- మహిళ కార్మికులపై అక్రమ కేసుల ఎత్తివేయాలి ...
- మహిళలపై పోలీస్ జులుం నశించాలి ...

చోడవరం : మధ్యాహ్న భోజన పథకం మహిళ కార్మికులపై ప్రతాపం చూపిన చోడవరం సర్కిల్ పోలీసులపై మానవహక్కుల కమీషన్, మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ సన్నపనేని రాజకుమారికు ఫిర్యాదు చేసినట్లు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి తెలియజేసారు. ఈ మేరకు స్దానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరాహార దీక్ష శిబిరం వద్ద శుక్రవారం, కమీషన్‌కు ఫిర్యాదు చేసిన ప్రతులను విలేఖరులకు అందజేసారు. ఈ సందర్బంగా సంఘ అధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమల వుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేయడాన్ని నిరశిస్తూ గత నెల 26న నవ ప్రయాస ప్రైవేటు సంస్ధ వద్ద శాంతియుత ధర్నా చేస్తున్న తమపై పోలీసులు ఐపిసి 289/2018, యు/ఎస్. 283, 341, 188, ఆర్/డబ్ల్యూ.34, ఐపిసి 291/ 2018, యు/ఎస్ 341, 353, 188, 332, ఆర్/డబ్ల్యూ.34. ఐపిసి 7(1) సెక్షన్ల నమోదు చేసి, రాత్రి 10 గంటల వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచిన తమను, మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచకుండగనే అర్ధరాత్రి కట్టుబట్టలతో విశాఖ సెంట్రల్ జైల్‌కు తరలించారన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఎం.డి.ఎం. మహిళ కార్మికులపై చోడవరం సర్కిల్ సి.ఐ వై.శ్రీనివాసరావు, అనకాపల్లి సి.ఐ. అవతారంల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పైశాచికంగా, అసభ్యకరంగా దౌర్జన్యానికి దిగారన్నారు. దీనిపై స్దానిక తహశీల్దారు కార్యాలయం వద్ద 9 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నట్లు తెలియజేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధులకు పౌష్టికాహారాన్ని అందజేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సుమారు 16 సంవత్సరాలుగా రుచిగా, శుచిగా అందజేస్తున్నట్లు తెలిపారు. " బాబు వస్తే జాబు వస్తుంది " అంటూ అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతూ ప్రభుత్వ పథకాలను ప్రైవేటు వారికి అప్పగించి, మహిళా కార్మికులను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. తమ ఉపాధిని దెబ్బతీసే ప్రైవేటు సంస్దపై దశల వారీ ఆందోళన చేస్తూ, ముందుగానే ప్రభుత్వానికి తమ నిరశనలను అధికారుల ద్వారా తెలియపరచామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రైవేటు సంస్దలను ఎత్తివేసి, మహిళ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, మహిళలపై అక్రమ కేసులు ఎత్తివేయాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేశంశెట్టి నాగమణి, రొంగలి బుచ్చయ్యమ్మ, తాడి వరలక్ష్మి, మండల దేవి, బొడ్డు మాణిక్యం దేవారి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సమయం (కవి సమయం)

### విజయ రహస్యం

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే స్వంతం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : శుద్ధ పాడ్యమి మ.12.57; మూల పూర్తి మ.వ.2.30ల 4.14; రా.తె.వ.5.52ల

శనివారం 08-12-2018

a **మేషం** : మీ వాగ్దాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అంద జేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. C **మిధునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవు తాయి. e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయో జనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. f **కన్య** : నిరుద్యోగులు ఇంట ర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. g **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోప కరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడ తాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘ టనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ధాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారా లలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది.

L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టు బడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు.



*విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 27వ వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. బూత్ నెంబర్లు 201, 206 గల ఏరియాలలో కనకల వీధి, ఎల్లమ్మతోట తదితర ప్రాంతాలలో గడప గడపకూ వెళ్లి నవరత్నాలు కార్యక్రమంపై అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పి.వి. రమణమూర్తి ఇంటింటికీ వెళ్లి నవరత్నాల బ్రోచర్‌లను పంపిణీ చేసి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సనపల రవీంద్ర భరత్, పెంటకోట నాగరాజు, పి. బాబురావు, డి. నాగేశ్వరరావు, డి. రామకృష్ణ, ఎం. కన్నారావు, జి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.*

## చెరకు రైతు సమస్యలపై కలెక్టర్‌ను కలసిన ధర్మశ్రీ

- తక్షణం సభ్య రైతుల బకాయిలు చెల్లించాలి



చెరకు రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం : గోవాడ చక్కెర కర్మాగారంలో నెలకొన్న చెరకు రైతుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలసినట్లు తెలియజేసారు. ఈ మేరకు శుక్రవారం వైసీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ధర్మశ్రీ మాట్లాడుతూ సభ్య రైతులకు గతేడాది చెల్లించవలసిన బకాయిలు రూ.500లు తక్షణం చెల్లించాల్సిందిగా డిమాండ్ చేసారు. సహకార చక్కెర కర్మాగారంలో పాలకవర్గం, యాజమాన్యాలు ఆధ్వర్యంలో పేరుకున్న సుమారు 113 కోట్ల రూపాయిల అవినీతిపై తక్షణం సిబిఐచే విచారణ జరిపించాలన్నారు. గతంలో జిల్లా కలెక్టర్లు ఛైర్‌పర్సన్‌లుగా వ్యవహరించిన సమయంలోను, దివంగత సి.ఎం. రాజశేఖర రెడ్డి ప్రభుత్వ హయాంలోను ఫ్యాక్టరీలో ఎటువంటి నష్టాలు ఉండేవి కావన్నారు. రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లులన్నింటిలో అన్నింటా లాభాల బాటలో నడుస్తూ, ప్రభుత్వంచే అవార్డులు అందుకున్న ఘనత గోవాడ చక్కెర కర్మాగారానిదే అని తెలిపారు. అటువంటి చక్కెర మిల్లులో నష్టాలు ఎందుకు వస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించి, బాధ్యులైన వార్ని దోషులుగా గుర్తించి, వారి నుండి చెరకు రైతుల సొమ్ము రికవరీ చేయాల్సిందిగా డిమాండ్ చేసారు. కొందరు రాజకీయ నేతల స్వార్ధానికి 2013లో పాలకవర్గం ఏర్పడ్డాక అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయన్నారు. చెరకు రైతులకు తీపి వార్త చెబుతానంటూ స్దానిక ఎమ్మెల్యే రైతాంగాన్ని ఎంత కాలం మోసం చేస్తారని ప్రశ్నించారు. చెరకు ఉప ఉత్పత్తులైన విద్యుత్తు, మొలాసిస్, బేగాస్, ఫిల్టర్ మట్టి అమ్మకాలు, నిల్వలపై యాజమాన్యం ఎందుకు లెక్కలు తేల్చటం లేదన్నారు. ఆరుగాలం శ్రమటోడ్చి కష్టపడుతున్న చెరకు రైతాంగాన్ని అధికార పార్టీ ఎమ్మెల్యే, అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యం నిలువునా మోసం చేస్తున్నాయని తెలియజేసారు. రెండు నియోజకవర్గాల్లో సుమారు లక్ష మందికి జీవనాధారం కల్పిస్తున్న గోవాడ చక్కెర కర్మాగారంలో శ్రమదోపిడీ ఎక్కువైందన్నారు. గతేడాది బకాయిలు తక్షణం చెల్లించాలని, మొలాసిస్, బేగాస్, ఫిల్టర్ మట్టి అమ్మకాలు, నిల్వలపై లెక్కలు తేల్చాలని కలెక్టర్‌ను కోరామన్నారు. ఈ సమావేశంలో లక్ష్మీపురం పి.ఎ.సి.ఎస్.అధ్యక్షుడు శానాపతి సత్యారావు, ఓరుగంటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2564004

FLAT FOR SALE
Chinamushidiwada Syamala Heights, Group House 2 BHK, 950 Sft, 4yrs Old, S/F Lift & Car Parking Available, No Broker, Immediate Sale.
CONT : 9885040790

## యలమంచిలి టైక్వాండో క్రీడాకారులచే స్వచ్ఛ భారత్



యలమంచిలి, యలమంచిలి పట్టణంలో కొత్తపేట రామాలయం వద్ద శుక్రవారం టైక్వాండో క్రీడాకారులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం పక్కనే ఏర్పాటు చేస్తున్న పార్కు తుప్పలు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దత్తాత్రేయ, కోచ్ సత్యనారాయణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

### నిజి ఫోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఫిబ్రవరి 8,9,10వ తేదీలలో జాతీయ కరాటే పోటీలు



విశాఖపట్నం : నిజి ఫోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8,9,10వ తేదీలలో జరగబోయే జాతీయ కరాటే పోటీలు నిర్వహించుచున్నట్లు ఆర్గనైజర్ ఎస్‌పిఎండి. నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను విడుదల కార్యక్రమం విశాఖ పట్నం సెంట్రల్ లైబ్రరీలో జరిగింది.

ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు మళ్ల విజయ ప్రసాద్, సురక్ష ఆసుపత్రి సీఈవో బొడ్డేపల్లి రఘు, ఎంవివి.బిల్డర్స్ అధినేత ఎంవివి. సత్యనారాయణ, మాజీ మేయర్ దాడి సత్య నారాయణ పాల్గొన్నారు. ఈ పోటీలకు హాజరు అగుచున్న క్రీడాకారులకు తగిన భోజన, వసతి సౌకర్యములు కలుగజేస్తామని చీఫ్ ఆర్గనైజర్ ఎస్‌పిఎండి నాయుడు తెలిపారు.

## విశాఖ-థాయిలాండ్ సర్వీసులు షురూ

- టిక్కెట్ల ధరలపై డిస్కౌంట్ ఆఫర్లు
- కౌంటర్‌ను ప్రారంభించిన విజయమోహన్



విశాఖపట్నం: ప్రముఖ విమాన సర్వీసుల సంస్థ ఎయిర్‌ఏషియా విశాఖ-బ్యాంకాక్‌కు నేరుగా విమాన సర్వీసులు నడిపేందుకు అంతా సిద్ధం చేసింది. ఈనెల 8వతేదీ నుంచి వారానికి నాలుగురోజుల పాటు ఈ రెండు ప్రాంతాలకు మధ్య తమ సర్వీసులు అందుబాటులో వుంటాయని ప్రకటించింది. ఈ సందర్భంగా సిఎంఆర్ సెంట్రల్‌లో ఏర్పాటు చేసిన టిక్కెట్ల కౌంటర్‌ను ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెగంటి విజయమోహన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 సంవత్సరం నుంచి ఈ విమానం కోసం తమ సంఘం ఆధ్వర్యంలో ప్రయత్నం చేస్తున్నామని, ఇప్పటికి తమ ప్రయత్నం ఫలించిందన్నారు. ప్రతి సోమ, మంగళ, బుధ, శనివారాల్లో ఈ సర్వీసులు నడుస్తాయని, 7,8,9 తేదీల్లో సిఎంఆర్ మాల్‌లో గల టిక్కెట్ల కౌంటర్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసేవారికి 25శాతం ప్రత్యేక డిస్కౌంట్ లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో విజయమోహన్‌తో పాటు ఎయిర్‌ఏషియా ఎయిర్‌పోర్టు మేనేజర్ రాజేష్, మునీంద్ర, రాపేటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నచ్చకపోతే ఆదరణ పథకంలో యూనిట్లు మార్పు



నర్సీపట్నం : ఆదరణ పథకం లో నమోదు చేసుకున్న లబ్ధిదారులు తమకు యూనిట్లు మార్చుకోవాలని పిస్తే మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని మండల పరిషత్తు అధ్యక్షురాలు సుకల రమణమ్మ ప్రకటించారు శుక్రవారం నీలంపేట గ్రామంలో ఆమె పాల్గొని మాట్లాడారు లబ్ధిదారులు తమకు ఇష్టమైన యూనిట్లను మార్పు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది అన్నారు సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ హౌసింగ్ ఉపాధిహామీ వెటర్నరీ హార్టికల్చర్ వ్యవసాయ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేశారు స్మశానవాటికకు కావలసిన రహదారి ఏర్పాటు ప్రక్రియ చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేశ్వరి ఎంపీడీవో జయ మాధవి ఎంఇవో శైలజ, హౌసింగ్ జేఈ నాయుడు తదితరులు పాల్గొన్నారు గ్రామ టిడిపి జన్మభూమి కమిటీ నాయకులు వెంకి నాయుడు కార్యక్రమం పర్యవేక్షించారు సీనియర్ టిడిపి నాయకులు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సెయింట్‌జుడ్స్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం



యలమంచిలి : యలమంచిలి పట్టణంలో సెయింట్‌జుడ్స్ స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రిక్కి, అధ్యాపకులు జఫ్రీ, ఉపాధ్యాయులు, విధ్యార్ధిని, విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

### అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

## జస్టిస్ రాధాకృష్ణన్ దంపతులు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ రాధాకృష్ణన్ సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం ఆలయంలోనికి స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు వారి గోత్రనామ ములతో అర్చనలు చేసిన అనంతరం కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు బేడా మండపంలో వైదికులు ఆశీర్వచనం పలుకగా సింహాచలం దేవస్థానం ఈ ఓ.కె రామచంద్రమోహన్ వారికి స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

### గిడుతూరు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన

## కేంద్ర బృందం



మాకవరపాలెం : పౌష్టికాహార లోపం లేకుండా ప్రభుత్వం నుంచి అందిస్తున్న పోషకాహారాన్ని బాలింతలకు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందించాలని కేంద్ర కమిటీ బృంద సభ్యురాలు ఫరూన్ జిల్లా ఖాన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన అనంతరం గుడి లోని ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న సేవలను చూసి ఆమె సంతృప్తి వ్యక్తపరిచారు లబ్ధిదారులతో చర్చించారు కార్యక్రమంలో కోటవురట్ల సిడిపిఓ శాంతి ప్రియ సూపర్వైజర్ అంగన్వాడీ కార్యకర్త వి.నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బహిరంగసభను జయప్రదం చేయండి

### కార్యకర్తలకు సిఇసి సభ్యులకు పైలా పిలుపు

పరవాడ: మండలకేంద్రమైనపరవాడ సంతబయలు వద్ద వైఎస్సార్ సిపి బహిరంగసభను శనివారము ఏర్పాటుచేస్తామని ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ మంత్రి వర్యులు బొత్సా సత్యనారాయణ, సినీనటుడు పృథ్వీరాజ్ గుడివాడ అమర్నాధ్ వరుదు కళ్యాణి ,మాజీ ఎం.ఎల్.ఏ ధర్మశ్రీ ,మాడుగుల శాసనభ్యులు బూడి ముత్యాలనాయుడు ,పెందుర్తి సమన్వయకర్త అదీపరాజ్ ,జిల్లాప్రదానకార్యదర్శి చుక్క రామునాయుడు,వైసిపి మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు హాజరుఅవుతారని రాష్ట్రసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు ఒకప్రకటనలోతెలిపారు. ఈసమావేశానికి నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పోల్గొని ఈకార్యక్రమాన్ని జయప్రదము చేయాలని ఆయన కోరారు.

## శాశ్వత తహశీల్దార్‌ను నియమించాలి



అరకులోయ : మండల కేంద్రం అయిన అరకులోయ తహశీల్దార్ కార్యలయంలో శాశ్వత తహశీల్దార్ లేక పోవడంతో స్తానీకులు పనులు అనుకున్న సమయానికి జరగటం లేదని గగ్గోలు పెడుతున్నారు. గిరిజనులు కొన్ని ముఖ్యమైన పనులు కోసం తహశీల్దార్ కార్యలయం చుట్టూ తిరుగుతున్న పనులు అనుకున్న సమయానికి జరగటం లేదని అంటున్నారు.పట్ట మార్పిడి, ధ్రువీకరణ పత్రాలు,తదితరవి అనుకున్న సమయానికి చేతిలో అందక అవస్థలు పడుతున్నామని స్తానీక గిరిజనులు ఆవేదన పడుతున్నారు.అలగే అరకులోయ పట్టణ రోడ్డు మీద అధికంగా దుకాణాలు పెరిగిపోతున్న ఎటువంటి చర్యలు తీసు కోకుండా ఉన్నారని స్తానీక గిరిజనులు అంటున్నారు.ఈ విషయంపై రెవిన్యూ ఉన్నత అధికారులు పరిగణలోకి తీసుకోని శాశ్వత తహశీల్దార్ నియమిస్తే పనులు జరిగి కష్టాలు తీరుతాయి అని మండల గిరిజనులు కోరుతున్నారు.



**దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జగన్నాధ స్వామి గుడి రోడ్ లో ప్రతి ఫ్యాన్సీ, స్టేషనరీ , హోటళ్ల బట్టలషాప్‌లకి టీడీపీ కార్యకర్తలతో వెళ్లి సుమారుగా 900 పైగా టీడీపీ సభ్యత్వాలు చేయించడం జరిగింది.**

## ఆదరణలో పనిముట్లుతో పాటు

### ఆర్థిక సహాయం ఇస్తాం

నర్సీపట్నం : ఆదరణ పథకంలో వృత్తిదారులకు ఇచ్చే పనిముట్లు సరఫరా కి ఇప్పటికే రెండు పర్యాయాలు టెండర్లు పిలిచినా కంపెనీలు ముందుకు రాకపోవడంతో దరఖాస్తుదారులకు నగదును ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ప్రకటన విడుదల చేశారు. నర్సీపట్నం ఎంపీడీవో ఎన్ జయమాధవి ఈ సందర్భంగా మాట్లాడుతూ రజకులకు రెండు విడతలుగా పదివేల రూపాయలు, కల్లుగీత కార్మికులకు పదివేల రూపాయలు,మేధర వృత్తి వారికి పదివేల రూపాయలు, శిల్పి వృత్తిదారులకు పదివేల రూపాయలు ఇస్తారన్నారు. దీనికిగాను దరఖాస్తుదారులు వస్తువుతో పాటు నగదు ఖరీదు పది శాతం లబ్ధిదారుని వాటా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి, బ్యాంకు పాస్ పుస్తకం జత చేసి కార్యాలయానికి అందజేయాలని కోరుతున్నామన్నారు.

**ఇంటిపేరు మార్పు**

పురెడ్ల రాఘవి అను నేను తేది: 05-09-2007 నాడు శ్రీ బోస సింహాచలంను వివాహం చేసుకున్నాను. కాబట్టి 'పురెడ్ల రాఘవి'కు బదులు 'బోస' రాఘవిగా మార్చుకోవడమైనది. కావున ఇక మీదట నన్ను 'బోస రాఘవి'గా మాత్రమే పరిగణింపగోరుచున్నాను.

బోస రాఘవి
గ్రేడ్-1 (టెక్నీషియన్)
సి&డబ్ల్యూ డిపార్టుమెంట్
ఈస్ట్‌కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్
విశాఖపట్నం.
సెల్ నెం: 9491905119

## రానున్నరాజ్యం జగన్ అన్న రాజ్యం

### ఐదోరోజు ప్రజా భరోసాయాత్రలో అధీప్‌రాజ్



పరవాడ: పరవాడ మండలములో పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డిఅదీప్ రాజ్ చేపట్టిన ప్రజాభరోసా యాత్ర శుక్రవారమునాడు ఐదో రోజు పి.బోనంగి, సాయినగర్ కోలనీ, దేశపాత్రునిపాలెం, జాజుల వానిపాలెం తథితరగ్రామాల్లో ప్రజలు సమస్యలు వింటూ ఈభరోసాయాత్ర ఉత్సహంగా జరిగింది.అడుగుఅడుగునా అదీప్ రాజ్ పైప్రజలు పూలవర్షంకురిపించి స్వాగతము పలికారు. అనంతరము జరిగిన సభలో అదీప్ రాజ్ మాట్లడుతూ వైసిపి అదికారములోకివస్తే ప్రజాసమస్యలుఅన్ని నవరత్నాలుపదకము ద్వారాతీరిస్తామనిఅన్నారు.రానున్న రాజ్యం జగన్ అన్నరాజ్యమని ఈసందర్భంగాఅయన అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాకముందు ఇచ్చిన హమీలును ఇంతవరకు నేరవేర్చలేదున్నారు. ఈకార్యక్రమంలో రాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు,వైసిపి జిల్లాప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, యాభైఐదోవవార్డు వైసిపి అద్యక్షులు బి.సన్యాశిరావు,వైసిపియూత్ అద్యక్షులు పెదిశెట్టిశేఖర్ , పైలహరేష్ , వెన్నెల సన్యాశిరావు, చల్లాకనకారావు,బండారు రామారావు,బొద్ధవుచిన్నారావు,బురదరాజు, జూనియర్ అప్పలనాయుడు, గెడ్డంఉమ, బొందిమహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న కానుకలు సిద్ధం

- ఈనెల 15 తర్వాత క్రిస్మస్ కానుక
- జనవరి 2 నుంచి సంక్రాంతి కానుక

అనంతగిరి : రాష్ట్ర ప్రజలంతా ఆనందంగా పండుగలు జరుపుకోవాలని ప్రభుత్వం చంద్రన్న కానుకలను అందిస్తోంది. క్రిస్మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని ఈ సంవత్సరం కూడా రేషన్ కార్డుదారులకు కానుకలు ఇవ్వనున్నారు. జిల్లాలో 12లక్షల కార్డుదారులకు చంద్రన్న కానుకలను ఉచితంగా పంపిణీ చేస్తారు.

కానుకగా ఆరు వస్తువులు : చంద్రన్న కానుక కింద ఆరు వస్తువులతో కూడిన కిట్‌లను ఇవ్వనున్నారు. కిలో గోధుమ పిండి, అరకిలో కందిపప్పు, అరకేజీ శనగపప్పు, అరకిలో బెల్లం, అరలీటరు పామాయిల్, 100 గ్రాముల నెయ్యి ఇస్తారు. మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ రూ.400పైనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వం వీటిని ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తోంది. జిల్లాలో పంపిణీకి సంబంధించి ఈసారి 1,200 టన్నుల గోధుమపిండి, 600 టన్నుల శనగపప్పు, 600 టన్నుల బెల్లం, 600 కిలోలీటర్ల పామాయిల్, 150 కిలో లీటర్ల నెయ్యి అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ మొత్తం సరకుల విలువ దాదాపు రూ.40 కోట్ల వరకు ఉంటుందని అంచనా. జిల్లాలో ఉన్న మొత్తం 2,340 రేషన్ దుకాణాల ద్వారా ఈ కానుకల కిట్‌ను పంపిణీ చేయనున్నారు.

జిల్లాలో ప్రస్తుతం 12లక్షల98వేల 940మంది కార్డుదారులున్నారు. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్న కానుకను అందించనుంది. ఈనెల 15 నుంచి 25వ తేదీ వరకు క్రిస్టియన్స్‌కు చంద్రన్న క్రిస్మస్ కానుకను పంపిణీ చేస్తారు. జనవరి 2 నుంచి 16వ తేదీ వరకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సరకులు జిల్లాకు చేరుకున్నాయి.

## బడిబాటలేని బాలికలు

అనంతగిరి : పలక చేతపట్టి బడికి పోవలసిన గిరిజన బాలికలు కార్మికులుగా మండలంలో కనిపిస్తున్నారు.

తల్లిదండ్రులకు సరి అయిన అవగాహన లేకపోవడం బడివయసు కలిగిన బాల,బాలికలు అటపాటలతో బడికిపోయి చదువులమ్మ వడిలో ముద్దుగుమ్మలా వుండ వలిసిన గిరిజన బాలికలు కార్మికులవుతున్నారు. బడిబాట పట్టాలనుకున్న బాలికలను కార్మికు బాటల్లో నడిపిస్తున్నారన్నారు.

**సినిమా ఛాన్స్**
త్వరలో మేము నిర్మిస్తున్న మల్టీస్టార్ చిత్రానికి నూతన నటీనటులు వెంటనే కావలెను.
95819 91533

**కో-ప్రొడ్యూసర్ కావలెను**
ముగ్గురు ప్రముఖ హీరోలతో మేము నిర్మిస్తున్న మల్టీస్టార్ మూవీకి సహాయ నిర్మాతలు వెంటనే కావలెను
73965 61489

**IN THE HONOURABLE COURT OF V ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

Between : **O.S.503/2014**
Yelleti Pydi Raju ...Plaintiff
And
Uppili Jagga Rao(Died) and others ...Defendant

**Defendant No.3 :**
Smt. Uppili Peddathalli, D/o.late Jagga Rao, aged about 51 years, residing at 58-25-101, Gollaveedhi,Butchirajupalem, Visakhapatnam.

**Defendant No.5 :**
Smt.Uppili Atchiraju D/o.late Jagga Rao, aged about 45 years, residing at 58-25-101, Gollaveedhi, Butchirajupalem, Visakhapatnam.

Whereas the above plaintiff had filed the above suit against you for the reliefs mentioned therein. Whereas, it is found to the satisfaction of Honourable court that you have been evading consistently, the receipt of summons/notice in the above proceedings. Hence the Honourable court was pleased to direct substituted service of summons by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable V Additional Junior Civil Judge, Visakhapatnam** on **17-12-2018 at 10.30 A.M** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.

**(By order of the Hon'ble Court)**

V.SATISH
Advocate
Lawsons Bay Colony,
MVP Colony,
Visakhapatnam
Ph:9848518385

# యానాం అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి మల్లాడి చర్చలు



యానాం: యానాం నియోజకవర్గంలోని కనకాల పేట, భీంనగర్, ఫరంపేట, దరియాలతిప్ప ప్రాంతాల సొసైటీ భూములకు పొలాలకు రూ. 24.90 కోట్ల వ్యయంతో చేపట్టిన లింకింగ్ ఛానల్ పనిపూర్తయినందున రూ. 13 కోట్ల వ్యయంతో డిస్‌ఛార్జి ఛానెళ్ళ నిర్మాణానికి నాబార్డ్ నుంచి రుణంతీసుకోవడానికి ప్రయత్నాలు చేపట్టినట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. పుదుచ్చేరి చీఫ్ ఇంజినీరు షణ్ముగసందరం, యానాం ప్రజాపనులశాఖ కార్యనిర్వాహక ఇంజినీరు రామదాస్‌లతో ఈ విషయం గురించి చర్చించినట్లు తెలిపారు. యానాం నియోజకవర్గంలో రక్షిత మంచినీటి వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం రూ. 43 కోట్లు వ్యయంతో ప్రణాళిక తయారు చేస్తున్నామని ఫ్రాన్సు దేశానికి చెందిన ఎఎఫ్‌డి నిధులతో ఈ పథకం త్వరలో కార్యరూపంలోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కనకాల పేట, యానాం టౌన్, దరియాల తిప్ప రక్షిత నీటి చెరువుల అభివృద్ధి, మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులు, సంప్‌ల నిర్మాణం చేపట్టి నీటి సరఫరాను పెంచెతామన్నారు.

దరియాలతిప్ప మంచినీటి చెరువులు నుంచి యానాం ఒబిలిస్క్ టవర్‌కు రూ. 50 లక్షల వ్యయంతో ప్రత్యేక పైప్‌లైన్ నిర్మించడానికి, అంబేద్కర్ నగర్ నుంచి బస్టాండ్‌కు రూ. 80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాయ్ శిక్షణాకేంద్రం భవనం ఆధునీకరణ రూ. 42 లక్షలు, కనకాలపేట నుంచి సావిత్రినగర్ వరకు రహదారి నిర్మాణానికి రూ. 4.10 కోట్లు త్వరలో విడుదలచేస్తామన్నారు.

**భూముల బదలాయింపుకు చర్యలు :**

గిరియంపేట గ్రామం వద్ద నిర్మించనున్న ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల కోసం సుమారు 17 ఎకరాల భూమిని బదలాయించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు.

ఈ అంశం గురించి పుదుచ్చేరి రెవెన్యూ కార్యదర్శి దేవేష్‌సింగ్, కలెక్టర్ చౌదరి అభిజిత్ సింగ్‌లతో సమావేశం నిర్వహించామన్నారు. వారంలో బదలాయింపు పూర్తిచేసి జనవరి 6న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పని ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సుమారు 16 ఎకరాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో గిరయంపేట వద్ద క్రికెట్ స్టేడియంను నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఇందుకోసం ప్రభుత్వ భూమిని బీసీసీఐకి లీజ్‌కు ఇచ్చే విషయమై క్యాబినెట్‌లో ప్రతిపాదన పెడుతున్నామన్నారు. పుదుచ్చేరి నాలుగు ప్రాంతాల క్రీడాకారులు ఉచిత క్రికెట్ శిక్షణ, మ్యాచ్‌లు ఆడేందుకు బిసిసిఐ అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. గోపాల్‌నగర్‌లో ఎకరం స్థలంలో ఆయుష్‌సెంటర్, మరో ఎకరంలో టాగూర్ కల్చర్ సెంటర్ ఏర్పాటుకు భూ బదలాయింపుకు అధికారులను ఆదేశించామన్నారు. కొత్త బస్టాండ్ వెనుక ప్రభుత్వ స్థలంలో ఎఎన్ఎం సెంటర్, శాయ్ కేంద్రం, వెంకటనగర్ కల్యాణమండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంబేద్కర్ విజ్ఞాన భవనం విస్తరణకు 1536 మీటర్ల స్థలాన్ని అదనంగా సేకరిస్తున్నామన్నారు.

# భీమిలి డివిజన్‌లో గ్రామదర్శిని



భీమునిపట్నం: రాష్ట్రపభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామదర్శిని కార్యక్రమం శుక్రవారం భీమిలి డివిజన్‌లో ఉన్న 19,20,21,22 వ వార్డులకు స్థానిక వాసవి కళ్యాణ మండపంలో జోనల్ కమీషనర్ పి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామదర్శిని జరిగింది. వార్డులలో వున్న మహిళలు మున్సిపల్ కొళాయిలు సరిగా రావడం లేదని, వచ్చినా నీరు బురదగా వస్తుందని మహిళలు వాపోయారు. అదేవిధంగా రోడ్లు, కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదని అన్నారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో గాని, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో గాని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. అంతే కాకుండా చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాలతో పాటు యువతకు నిరోద్యోగ భృతి, 50 సంవత్సరం లకే మత్స్యకారులకు పింఛన్లు, ఒంటరి మహిళా పింఛన్లు, డప్పు కార్మికులకు, గీత కార్మికులకు పింఛన్లు వంటివి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. అదేవిధంగా భీమిలి నియోజవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికై మానవవనరుల శాఖామంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంటా శ్రీనివాసరావు భీమిలి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జానపద పాటలు ద్వారా అలరించిన చిన్నరెడ్డి బృందానికి స్థానిక హిందీ ప్రేమిమండలి అద్యక్షులు కృష్ణారావు మాస్టర్ వెయ్యి నూట పదహారు రూపాయలు బహుమానంగా అందించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయ సిబ్బంది,టి.పి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, ఎం.సంజీవ్, గిడుతూరి శ్రీనివాసరావు, గండిబోయిన పోలి రాజు, రాజగిరి రమణ, తదితరులు పాల్గొన్నారు

# భీమిలి జామియా మసీద్ వద్ద ముస్లిమ్ సోదరులు నిరసన



భీమునిపట్నం: స్థానిక జామియా మసీద్ వద్ద జామియా మసీద్‌కి కొత్త కమిటీ నియమించడాన్ని ఖండిస్తూ ముస్లిమ్ సోదరులు శుక్రవారం నమాజ్ తరువాత నిరసన తెలిపారు. భీమిలి జామియా మసీద్ ముస్లిమ్ జమాత్‌కు తెలుపకుండా, జమాత్ జనరల్‌బాడి సమావేశం నిర్వహించకుండా ఎలా నియంమించారని, కొత్త కమిటీ వక్స్ బోర్డు అధికారితో లాలూచి పడి అడ్డ దారిలో మసీద్ కమిటీ ఏర్పాటు చేసుకున్నారని ముస్లిం సోదరులు, విలేఖరులతో అన్నారు. ఈ కొత్త కమిటి ఏర్పాటును జామియా మసీద్ జమాత్ వ్యతిరేకిస్తున్నామని ముస్లిం పెద్దలు తెలిపారు. గతంలో ఇప్పుడు వక్స్ బోర్డు నియమించిన ప్రెసిడెంట్ కమిటీకి సంబంధించిన మినిట్స్ పుస్తకం తీర్మానులు లేకుండానే జమాత్ యొక్క సుమారు నాలుగు లక్షల సొమ్మును దుర్వినియోగం చేయడం వలన పాత కమిటిని ముస్లిం జమాత్ రద్దు చేసారని మరలా అదే వ్యక్తి ప్రెసిడెంట్‌గా నియమిస్తూ వక్స్ బోర్డు అదికారి ఉత్తర్వులు ఇవ్వడం ఆశ్చర్య పరిచిందని. ఈ విషయం పై వక్స్ బోర్డు సంబంధించిన పై అధికారులు స్పందించి కొత్త కమిటిని రద్దు పరచి జమాత్ సమక్షంలో కొత్త కమిటి ని నియమించాలని జామియా మసీద్ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ తాజ్ ఉద్దిన్, సుబాని, సయద్ అబ్దుల్ వారిస్, రహీమ్ బేగ్, సాబ్ జాన్ బేగ్,షేక్ బాబ్జీ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శిథిల వంతెనను పునర్నిర్మించాలి

కాజులూరు: స్థానిక ముత్తావారి గరువు వద్ద కురాడ డ్రెయిన్‌పై శిథాలావస్థలో ఉన్న వంతెనను పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ముత్తావారి గరువు నుంచి ప్రధాన గ్రామమైన ఆర్యాటవటం వెళ్లేందుకు సుమారు 20 ఏళ్ల క్రితం అధికారులు డ్రెయిన్‌పై కాలిబాల వంతెనను నిర్మించారు. అయితే కొద్ది రోజులకే అది శిథిల దశకు చేరుకుంది ప్రస్తుతం ఈ వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు విరిగి పోయాయి, అప్రోచ్ కరిగిపోయాయి, సైకిల్, మోటర్ సైకిల్ ప్రయాణించేందుకు వీలులేకుండా ఉంది పాదచారులు, బయం,బయంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి ఈ వంతెన పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సంపద కేంద్రాలతో బహుళ ప్రయోజనాలు

కాజులూరు: గ్రామాల్లో సంపద కేంద్రాలతో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు, పంచాయతీలకు అదనపు ఆదాయలు సమకూరి బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని ఈఒ పిఆర్డీ వెంకటరమణ అన్నారు. పల్లిపాలెంలో చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణపై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ అంగన్‌వాడి సిబ్బంది,ఆశావలంటీర్లు తదితర్లు పాల్గొన్నారు.

## టిచర్స్ హెల్ప్ గ్రూప్ విద్యార్ధినికి వైద్యం కోసం ఆర్ధిక సహాయం



భీమునిపట్నం: టిచర్స్ హెల్ప్ గ్రూప్ ఆద్వర్యంలో చిట్టివలస బోయ్స్ జెడ్పి హెచ్ స్కూల్‌లో పదవతరగతి చదువుచున్న గీతాంజలి అనే విద్యార్ధిని ఆనారోగ్యం బాధపడుతోంది వైద్యం చేయడానికి ఏడు లక్షల అవుతాయని డాక్టర్స్ చెప్పారు. విద్యార్ధిని తల్లిదండ్రు లకు స్తోమత లేకపోవడంతో అవిద్యార్ధిని వైద్య ఖర్చుల నిమిత్తం టిచర్స్ హెల్ప్ గ్రూప్ రెండు లక్షల చెక్‌ను భీమిలి ఎం.పి.పి యరబాల క్రిష్ణవేణి అనీల్ ప్రసాద్ విద్యార్ధిని తలిదండ్రులకు అంద జేసారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రెసిడెంట్ మంత్రి ప్రగడ సత్య బాపిరాజు, అల్లాడ శ్రీనివాసరావు, గౌరవ అద్యక్షులు కంటుబోతు ముత్యాలరావు,పిన్నింటి గురునాయుడు, టిచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్న వైకాపా నాయకులు



మల్కాపురం: టి.డి.పి. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలందరు స్వచ్ఛందంగా టీడీపీ పాలను అభినందించడం చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అవినీతీ ఆరోపణలు చేస్తున్నారంటూ టిడిపీ నాయకులు విమర్శించారు. పారిశ్రామిక ప్రాంతం 47వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వార్డు అధ్యక్షుడు వంశీకిషోర్ మాట్లాడుతూ టిడిపి నాలుగున్నర ఏళ్ళ పాలనలో కనిపిస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఓడిస్తారనే బయంతోనే వైఎస్ఆర్‌సిపి నాయకులు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవళ్ళ సత్యనారాయణ, భాస్కర్‌రావు, శంకర్, మంజు, మహేష్, కుమారి, మాతా శ్రీను, దేవర ఈశ్వరరావు, బుల్లిబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసముగా దేవస్థానం ఉద్యోగుల వనసమారాధన

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘం వనసమారాధన కార్యక్రమం శుక్రవారం తేటగుంట శివారున పారుపాక వెళ్లే రూటు నందు బద్రీగారి తోటలో ఏర్పాటు చేసారు. ముందుగా తులసీ ధాత్రి పూజ నిర్వహించారు. అనంతరం సామూహిక భోజనాలు చేసి ఆట, పాటలతో ఉల్లాసముగా గడిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర, ఏసి ఈరంకి.జగన్నాధరావు, ఏఈవో ప్రసాద్, పిఆర్వో తులా.రాముడు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## ఎల్ఐసిచే ప్రతిభా పురస్కారాలు



రావులపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సత్ఫలితాలు సాధిస్తున్నారని ఎల్ఐసి బ్రాంచి మేనేజరు పి. శ్యామలరావు అన్నారు. శుక్రవారం మండల పరిధి దేవరపల్లిలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగిన ఎల్ఐసి మెరిట్ స్టూడెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావులపాలెం ఎల్ఐసి బ్రాంచి మేనేజరు పి. శ్యామలరావు పాల్గొన్నారు.

ఈ సందర్భముగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు ఎల్ఐసి ఆఫ్ ఇండియా ప్రతిభా పురస్కారాలు అందజేసి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. ఈ పాఠశాలను భీమా స్కూలుగా ఎంపిక చేసుకొని ఎల్ఐసి తరపున తమ వంతు అభివృద్ధి సహాకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిఓ ఎస్. గోపాల రావు, ఎల్ఐసి అవార్డు గ్రహీత ఠానేలంక చిట్టి బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన ఏసీబీ అడిషనల్ ఎస్పీ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రీమతి రమాదేవి కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేశారు. అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో శారదా విద్యార్థుల హవా



అన్నవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండలంలో ఉన్న హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు స్దానిక శారదా విద్యాలయం విద్యార్థులు వరుసగా నాల్గవ ఏడాది కూడా ఇంగ్లీషు మీడియం సీనియర్, జూనియర్ విభాగంలో మొదటి స్దానం సంపాదించారని పాఠశాల డైరెక్టర్ కృష్ణ వర్మ తెలిపారు. సీనియర్ విభాగంలో జి.సత్య శివ సాయి (10వ),కె.లోహిత (9వ), వి.త్రినాధిక(8వ) ప్రధమ స్దానం సాధించారు.జూనియర్ విభాగంలో కె.జయశ్రీ(7వ), బి.మధుహసిని (6వ) ప్రధమస్థానం సాధించారు. వీరిని ఎంఇవో ఎస్.వి.రమణ, దేవస్థానం హైస్కూల్ హెచ్ఎమ్ అల్లాడ. వెంకటేశ్వరరావు, చెకుముకి టెస్ట్ సమన్వయకర్త కోట్ని.ప్రసాద్, శారదా విద్యాలయం ప్రదానోపాద్యాయులు బోనగిరి.శ్రీనివాస్ మరియు వైస్ ఉపాద్యాయులు కిషోర్, స్కూల్ ఉపాద్యాయులు అభినందించారు.

## 47వ వార్డులో రావాలి జగన్, కావాలి జగన్ కార్యక్రమం



మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం 47వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీలో వైఎస్ఆర్‌సిపి రావాలి జగన్ కావాలి జగన్ సమావేశం జరిగింది. వైఎస్ఆర్‌సిపి 47వ వార్డు అధ్యక్షుడు పుర్రి సురేష్‌యాదవ్ అధ్యక్షతన మళ్ళ విజయప్రసాద్ హాజరై వైకాపా అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు తెలియపరిచారు. అలాగే వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి రాగానే అమలు చేయ్యబోయే నవరత్నాలను వివరించారు. తెలుగుదేశం ప్రబుత్వం ప్రజలను ఎలామోసం చేస్తుందో తెలియాలంటే ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ఒకటి చాలన్నారు. కాబట్టి ప్రజలు మేల్కొని జగన్‌ను సిఎం చేసి ఎపీని చంద్రబాబునాయుడు చేతిలో నుంచి కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాడి సత్యనారాయణ, కలిదిండి బద్రినాథ్, నూకరెడ్డి, ఊరుకూటి అప్పారావు, రమణి, ధనలత తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో చెకుముఖి టాలెంట్ టెస్ట్



రావులపాలెం: బాల్యం నుండి శాస్త్రీయ దృక్పదం అలవాటు చేసుకోవాలని ఎమ్‌పిపి కోట చెల్లయ్య అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి జన విజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఎమ్. సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన చెకుముఖి టాలెంట్ టెస్ట్‌కు ముఖ్య అతిధులుగా ఎమ్‌పిపి కోట చెల్లయ్య, ఎమ్ఈఓ భమిడిపాటి సాయి రామ్, విద్య అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, ఎస్ఎమ్‌సి చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ఇంగ్లిష్ మీడియం సీనియర్ విభాగంలో సిద్దార్థస్కూలు, జూనియర్ విభాగంలో వాగ్దేవి విద్యాలయం, తెలుగు మీడియం సీనియర్ విభాగంలో జిల్లా పరిషత్ హైస్కూలు పాడగట్లపల్లి జూనియర్ విభాగంలో జిల్లాపరిషత్ హైస్కూలు గోపాలపురం ప్రధమ స్థానాలు సాధించాయని వీరు జిల్లా స్థాయి చెకుముఖి సైన్స్ టెస్ట్‌కు ఎంపికయ్యారని ఎమ్. సుబ్బరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడుపూడి నాగభూషణం మాస్టారు, జనవిజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరి పి. లింగేశ్వరరెడ్డి, అధ్యక్షులు సర్వారాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



*( మొదటి పేజీ తరువాయి )*

పోలింగ్ నమోదు కాగా.. షాద్‌నగర్‌లో 59శాతం, ముషీరాబాద్‌లో 42శాతం, గోషామహల్‌లో 42 శాతం చొప్పున నమోదైంది. మరోవైపు రంగారెడ్డి జిల్లాలో 51.32 శాతం, వికారాబాద్ 57.75, మేడ్చల్‌లో 59శాతం, పెద్దపల్లి జిల్లాలో 55శాతం, సిరిసిల్ల జిల్లాలో 60.25 శాతం, జగిత్యాలలో 61.23, కరీంనగర్‌లో 55 శాతం పోలింగ్ నమోదైంది. మెదక్ జిల్లాలో 73.25 శాతం, ఆదిలాబాద్ జిల్లాలో 55.93శాతం, కామారెడ్డి జిల్లాలో 61.81 శాతం, వనపర్తి 62.12శాతం, నాగర్‌కర్నూలు 59 శాతం, నిర్మల్ 60.60 శాతం చొప్పున పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు యాకుత్‌పురా నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు రెండేసి వరుసల్లో బారులు తీరారు. ఓటింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. నియోజకవర్గంలోని అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలను మోహరించారు. దక్షిణ మండలం డీసీపీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలతో పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారు.

**ఓటు వినియోగించుకోలేకపోతున్నా: రామ్‌చరణ్**

ఈసారి ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నానని కథానాయకుడు రామ్‌చరణ్ బాధపడ్డారు. శుక్రవారం తెలంగాణలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాగా వీలుకాని పక్షంలో ఓ పౌరుడిగా ఓటు వేయలేకపోతున్నట్లు చరణ్ సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. కొన్ని కారణాల వల్ల నేను నా ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నాను. దయచేసి ఓటు వేయండి అని ఆయన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. ఇప్పటికే చిరంజీవి, సురేఖ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం సిరాగుర్తు చూపుతున్న మహేష్‌బాబు, నిఖిల్, రామ్ ఇంటికెళ్లి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్న దర్శకేంద్రుడు ప్రముఖ సినీ దర్శకుడు కె రాఘవేంద్రరావు ఓటు హక్కును వినియోగించుకోకుండానే తిరిగి వెళ్లారు. ఈ రోజు ఉదయం ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు రాగా, అప్పటికే భారీగా లైన్ ఉంది. దీంతో ముందుకు వెళ్లి ఓటు వేసేందుకు ప్రయత్నించగా ఇతర ఓటర్లు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఓటువేయకుండా వెనుదిరిగారు.































## ఈనెల 8 ,9 తేదీలలో నర్సీపట్నంలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు



నర్సీపట్నం : నర్సీపట్నంలో రాష్ట్రస్థాయి యోగ పోటీలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోటీలకు రాష్ట్రం నుంచి 500 మంది క్రీడాకారులు హాజరవుతున్నారన్నారు. పురుషులు, స్త్రీలు పోటీలకు హాజరవుతున్నారన్నారు. వీరందరికీ ఉచితంగా వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఈ పోటీలకు 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు.ఈ క్రీడల ద్వారా దేశవ్యాప్తంగా నర్సీపట్నం కి గుర్తింపు వస్తుందని అన్నారు భావితరాలకు యోగ యోగా ప్రాధాన్యత తెలియాలంటే హైస్కూల్ స్థాయిలో విద్యార్థులకు యోగా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు .నర్సీపట్నం అసెంబ్లీలో మండలానికి గురుకుల పాఠశాల మంజూరైందని దీనికి పది ఎకరాల స్థలం మంజూరు అయిందని తెలిపారు .భవన నిర్మాణాలు పూర్తయ్యేవరకు గురుకుల పాఠశాల లో తాత్కాలికంగా పెద్ద బొడ్డేపల్లిలో ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ మంజూరు అయిందని తెలిపారు .యూనిట్ అసిస్టెంట్, మేస్త్రి అసిస్టెంట్ ,ఎలక్ట్రీషన్, ప్లంబర్ అసిస్టెంట్ ,సర్వేర్ లకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు యోగ అసోసియేషన్ ప్రతినిధి నగేష్, పట్టణ సీఐ సింహాద్రి నాయుడు, నరెడ్ల వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ జై సురేంద్ర, తాసిల్దార్ వి విరమణ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





## తుప్పు నిర్వహణపై సింపోజియం



విశాఖపట్నం: ఐఎన్ఎస్ విశ్వకర్మలో తుప్పు నిర్వహణపై సింపోజియం నిర్వహించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ)తో అనుబంధంగా రెండు రోజులపాటు దీనిని సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐడిఎం) నిర్వహించింది. వైస్ అడ్మిరల్ కరంబీర్‌సింగ్ దీనిని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. జి. నాగేశ్వరరావు, చైర్మన్ ఆర్‌విఎస్ రుద్రరాజు మరియు డిఆర్‌డిఎ శాస్త్రవేత్త ఎ.వి. కామత్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా 12 సాంకేతిక పేపర్లను సాంకేతిక వేత్తలు, డిఆర్‌డిఓ ఉద్యోగులు, యుద్ధ నావలు రూపకర్తలు, నౌకల తయారీదార్లు నిర్వహణదారులు, మరియు ఆపరేటర్లు వివరించారు. తదుపరి వారందరూ అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంకేతిక స్టాల్లను తిలకించారు.

## వైఎస్సార్‌సీపీతోనే

# సంక్షేమ రాజ్యం సాధ్యం

- ఎంపీ లాడ్స్ ద్వారా నిధుల మంజూరుకు కృతజ్ఞతలు
- జగన్, విజయసాయిరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం
- వగర వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్‌గాంధీ



విశాఖ సిటీ : విశాఖ దక్షిణ నియోజకవర్గం ప్రసాద్ గార్డెన్స్ ప్రాంతంలో వైయస్ జగన్, విజయసాయి రెడ్డి ఫ్లెక్సీలకు కొండా రాజీవ్ గాంధీ, వైస్సార్సీపీ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి పాలాభిషేకం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు , పార్టీ వ్యవస్థాగత నిర్మాణ వ్యవహారాల ఇన్చార్జ్ విశాఖపట్నం రీజనల్ కోఆర్డినేటర్ వేణుంబాక విజయసాయిరెడ్డి తన ఎంపీ లాడ్స్ ద్వారా ఐదు కోట్ల రూపాయలు నిధులు విశాఖపట్నానికి మంజూరు చేసినందుకు పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ వైయస్ జగన్, విజయసాయి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ విజయ్ సాయి రెడ్డి ఆయన ఎంపీ లాడ్స్ ద్వారా విశాఖపట్నం ప్రజల దాహాన్ని తీర్చేందుకు గాను ఐదు వాటర్ ట్యాంకర్లు మరియు ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు 100 శానిటరీ వాహనాలు ఫాగింగ్ మిషన్లు వాటితో పాటు ఇప్పటివరకు బస్టాప్ నిర్మించడం గాని అంగన్వాడీ భవనాలు నిర్మించడం గాని అంబులెన్స్‌లు అందించడం గాని ఇటువంటి మహోన్నతమైనటువంటి కార్యక్రమాలు విశాఖపట్నం ప్రజల కోసం చేస్తున్నందుకుగాను విశాఖపట్నం యువత తరపున జగన్మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డిలకు వినయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఒక రాజ్యసభ సీటు ఉంటేనే విశాఖపట్నానికి ఇంత చేసినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో విశాఖలో అన్ని ఎమ్మెల్యే స్థానాలు, అన్ని ఎంపి స్థానాలూ కైవశం చేసుకుంటే ఏ విధంగా సంక్షేమ రాజ్యం రాబోతుందని చెప్పడానికి జరిగినటువంటి నిధులు మంజూరు ఒక తార్కాణం అని కొండా రాజీవ్ గాంధీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ రమణ మూర్తి గారు మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో ఎంత బలోపేతం అవడానికి యువజన విభాగం అహర్నిశలు పాటుపడుతున్నది అని రానున్న ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం విజయం సాధించడంలో ముందు వరుసలో కచ్చితంగా ఉంటుంది. అన్ని విభాగాలను కలుపుకుంటూ దక్షిణం నియోజకవర్గంలో పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రజల కోసం నిలబడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మారోజు శ్రీనివాసరావు ఆదివిష్ణు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు మరియు నగర కమిటీ కార్యవర్గం గుత్తుల నాగభూషణం, లండా రమణ బడేటి ప్రసాద్, సుబ్రహ్మణ్యం బుజ్జి, ముజీబ్ ఖాన్, యువజన విభాగం వార్డు అధ్యక్షులు దూడ అప్పారావు, సిహెచ్ అప్పలరాజు, రమేష్, దిలీప్, పోలిరెడ్డి, యాసిన్ బాబా, చంటి, దార్ల ప్రసాద్, సూర్య ప్రసాద్, పి.బాబురావు. నగర యువజన విభాగం కార్యవర్గం బకాయి ఖాన్ చేపల అప్పారావు, సలీం భాయ్, బొందల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన గీతం యువజనోత్సవం

## ఘనంగా ప్రారంభమైన జెమ్ 2018





సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జాతీయ స్థాయి లో నిర్వహిస్తున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్ (జెమ్-2018) శుక్రవారం వందలాది మంది విద్యార్థుల మధ్య ఘనంగా ప్రారంభమైంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు నిర్వాహకులుగా మారి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాన్ని ముఖ్యఅతిధిగా హాజరైన వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు ప్రారంభించారు.జెమ్ ద్వారా సమకూరిన నిధులతో వచ్చే ఏడాది నుంచి ప్రత్యేకంగా సిఇఓ ప్రసంగాలను ఏర్పాటు చేస్తామని వైస్ ఛాన్సలర్ ప్రకటించారు. కార్యక్రమంలో గౌరవ అతిధిగా ఫ్యూచర్ సప్లై చైన్ సొల్యూషన్స్ సంస్థ మానవ వనరుల విభాగం అధిపతి బికాస్ ప్రసాద్ హజరుకాగా ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ షీలా, విద్యార్థి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, జెమ్ కన్వీనర్ డాక్టర్ వై.వి.వి.ఎస్.వరప్రసాద్, సిఇఓ ఇ.మూన్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

జెమ్ కీలక నినాదంగా "కనెక్ట్-క్రియేట్-సెలెబ్రేట్" ను ఉంచామని దీని ద్వారా యువతరం సమాజంలో పరస్పర సహకారం, మానవతా విలువలు, సమిష్టి కృషితో అభివృద్ధి సాధించటం ఏ విధంగా అనేది వర్క్‌షాప్‌లు, వివిధ పోటీల ద్వారా తెలియజెబుతామని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు ఫొటోగ్రఫీ, లాన్ గేమింగ్, హ్యూమన్ ఫూస్ బాల్, మనీమేకర్స్, బిగ్ డేటా, స్టేండప్ కామిడి, స్టాక్ మార్కెట్ లపై వర్క్ షాప్‌లు నిర్వహించారు. విద్యార్థుల మేధస్సును పదును పెట్టే విధంగా ఆర్థిక అంశాలపై పోటీలను సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు.

వివిధ కళాశాలల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన విద్యార్థులతో గీతం విశ్వవిద్యాలయం ప్రాంగణం కిటకిటలాడింది. విద్యార్థులను ఆకర్షించేందుకు గీతం మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఫేస్ పెయింటింగ్, ఫ్యాన్సీ డ్రస్, ఫేస్ మాస్కులతో ఉత్సవ వేదిక వద్ద తిరుగుతూ ఆకట్టుకున్నారు. జెమ్ యువజనోత్సవంలో భాగంగా విశ్వవిద్యాలయం ఆవరణలోని బాలయోగి కళా ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన మొదటి రోజు సాంస్కృతిక ఉత్సవాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు బృందగానాలు, పాశ్చాత్య నృత్యాలతో ఆహూతులను అలరించారు.



కార్యక్రమానికి ఆహ్వానితులుగా సినీకళాకారులు ఆది తదితరులు హజరై సందడి చేసారు.

# రాజస్థాన్‌లో ముగిసిన పోలింగ్

జైపూర్: ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా చివరి రెండు రాష్ట్రాలైన తెలంగాణ, రాజస్థాన్‌లో శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాజస్థాన్‌లో మొత్తం 199 నియోజకవర్గాలకు ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 72.7శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద వరుసలో ఉన్నవారు మాత్రం ఇంకా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. అత్యధికంగా పోఖ్రాన్ జిల్లాలో 71.29శాతం, జైసల్మేర్‌లో 70.31 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. జలోర్, కోటా నార్త్, జోధ్‌పూర్, అజ్మేర్ నార్త్ నియోజకవర్గాల్లో అత్యల్ప పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల ఈవీఎంలు మొండికేయడం, కార్యకర్తల మధ్య ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

రాజస్థాన్‌లో మొత్తం 200 స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా.. రామ్‌గఢ్ ఎమ్మెల్యే అభ్యర్థి మృతితో 199 స్థానాలకు పోలింగ్ జరిగింది. మొత్తం 2,274 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా 163 స్థానాల్లో విజయం సాధించగా.. కాంగ్రెస్ 21, బీఎస్పీ 3 స్థానాల్లో గెలుపొందింది. గత ఎన్నికల్లో 75.67శాతం పోలింగ్ నమోదైంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే పార్టీలకు 100 సీట్లు అవసరం. డిసెంబరు 11న ఫలితాలు వెలువడనున్నాయి.

**LOANS / లోన్స్**
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**

# రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి
- రైతులకు 17 ట్రాక్టర్లు పంపిణీ
- 117మంది ఒంటరి మహిళలకు పింఛన్లు

సబ్బవరం : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రైతు రథం అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు పాల్గొని మాట్లాడారు. రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం వుంటుందని భరోసా కల్పించారు. పెందుర్తి నియోజకవర్గంలో 51 ట్రాక్టర్లు వ్యవసాయం చేయుట కొరకు పంపిణీ చేయవలసి వుండగా ప్రస్తుతం 17 ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతును ఆదుకునే ఉద్దేశ్యంతో వ్యవసాయ పరికరాలు, రైతుల పశువులకు షెడ్‌లు ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఆధునిక పద్ధతులో వ్యవసాయం చేయాలని, అప్పుడే పంట దిగుబడి వస్తుందన్నారు. రైతుకి అన్ని విధాల సబ్సిడీ ఇస్తుందన్నారు. అవగాహన లేక రైతు నష్టపోతున్నారన్నారు. రైతులకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టామని, కూరగాయలు, వ్యవసాయంలో మన రాష్ట్రం దేశంలోనే నెంబరు వన్ స్థానంలో వుందన్నారు. రైతులకు పంటలు పండకపోయినా డైరీ వలన నెల నెలా జీతంలో వస్తుందన్నారు. రైతులకు 60, 70శాతం వ్యవసాయ పనిముట్లు కింద ఇస్తుందన్నారు.



నియోజకవర్గానికి 119 ట్రాక్టర్లు ఇస్తున్నామని, ఇంకా దరఖాస్తు చేసుకోవలసినవారు 7 రోజులులోగా దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు. రాజకీయం అవగాహన లేనివారు రాజకీయాలకు పనికిరారని అన్నారు. జగన్‌కు గాని, పవన్‌కు గాని రాజకీయ అనుభవం లేదని, వారు ఎలా పరిపాల చేస్తారని ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిడతాడ మహలక్ష్మినాయుడు, గండి దేముడు, గవర అప్పారావు, బి.బాబూరావు, శరగడం శంకరరావు, రెడ్డి వరలక్ష్మి, పీలా శ్రీను, జి.సత్యనారాయణ, కొటాన అప్పారావు, కె.శ్రీను, మడ్డు సూర్యనారాయణ, పల్ల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# గజదొంగ అరెస్టు

- వివిధ ప్రాంతాలలో నగదు, బంగారం, గృహోపకరణాల అపహరణ
- విశాఖ సహా రాజమండ్రి, శ్రీకాకుళంలో పలు చోరీలు
- స్వీయపర్యవేక్షణలో నగర సీపీ మహేష్ చంద్ర లడ్డా



విశాఖ క్రైం : స్థానిక కంచరపాలెంలో నివాసముంటున్న దున్న కృష్ణ శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి వాసి. చిన్న చిన్న వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవితం గడిపేవాడు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన అతడు చిల్లర దొంగతనాలు చేసి పట్టుబడి పలుమార్లు జైలుకు కూడా వెళ్లివచ్చాడు. జైలులో ఇతర దొంగల సహవాసంతో పూర్తిగా దొంగతనాలకు అలవాటుపడిన కృష్ణ గజదొంగగా మారి పలుమార్లు అరెస్టు కాబడినట్లు నగర సీపీ మహేష్ చంద్ర లడ్డా పేర్కొన్నారు. కృష్ణను వలపన్ని ప్లాన్ ప్రకారంగా అరెస్టు చేయడం జరిగిందని నగర సీపీ తెలిపారు. ఈ దాడిలో పోలీసులు, ఇతర సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కృష్ణతోపాటు అతనికి సహకరించిన పలువురు వ్యక్తులను అరెస్టు చేసి వారందరినుంచి చోరీసొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

దున్న కృష్ణపై పలు కేసులలో కంచరపాలెం పోలీసుస్టేషన్‌లో డి.సి. షీట్ కలదు. 300కు పైగా నేరాలు చేసినట్లు నమోదైంది. రాత్రి యందు తాళం వేసి ఉన్న ఇళ్లు గమనించి చాకచక్యంగా వ్యవహరించి ఇళ్ల యందు ప్రవేశించి నగదు, బంగారం, వెండి ఆభరణాలను అపహరించేవాడు. దొంగతనాలపై ఎంవిపి కాలనీలో 25 కేసులు, ద్వారకానగర్‌లో 6 కేసులు, ఫోర్ట్ టౌన్‌లో 2 కేసులు, 3 టౌన్‌లో 1 కేసు, ఎయిర్‌పోర్ట్ పరిధిలో 1 కేసు, ఆరిలోవ స్టేషన్‌లో 1 కేసు, శ్రీకాకుళంలో 1 కేసు, విజయనగరంలో 1 కేసు, రాజమండ్రిలో 1 కేసు ఉన్నట్లు నగర సీపీ పేర్కొన్నారు. దున్న కృష్ణ నుంచి 1135 గ్రాముల బంగారు వస్తువులు, 5.175 కేజీల వెండి వస్తువులు, సుమారుగా 1,88,000 నగదు, 1 ఎల్ఇడి టివి., రేడో వాచీ 1, టైటాన్ వాచి 1, సూట్ కేస్ 1, మోటారు సైకిల్ 1, 7.5 కేజీల గంజాయి, వీటన్నింటి మొత్తం విలువ సుమారు 40 లక్షల 77 వేల 750 రూపాయలుగా పేర్కొన్నారు.

ఈ దాడిలో నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా ఉత్తర్వుల మేరకు క్రైమ్ డీసీపీ ఎ.ఆర్. దామోదర్, క్రైం అదనపు డీసీపీ వి. సురేష్‌బాబు, ఏసీపీ సీసీఎస్ వై.గోవిందరావు, ఇన్‌స్పెక్టర్లు కె. దుర్గాప్రసాద్, సిహెచ్. లక్ష్మణరావు, వి. శ్రీనివాసరావు, సిహెచ్. షణ్ముఖరావు, ఆర్. సత్యనారాయణ, సబ్‌ఇన్‌స్పెక్టర్‌లు వి. అప్పలనాయుడు, బి. లూధర్‌బాబు, ఎన్. జోగారావు, డి. సూరిబాబు, ఏ. విజయ్‌కుమార్, ఎన్‌వి భాస్కరరావు, బి. మధుసూదనరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com